వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటీపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 32 విశాఖపట్నం, 6 నవంబరు 2022 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## 5 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు: మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా కశింకోట మండలంలో సుమారు 5 కోట్ల రూపాయలు విలువైన అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పాఠశాలల అభివృద్ధికి సంబంధించి రూపొందించిన నాడు నేడు పథకంలో భాగంగా 23.48 లక్షల రూపాయలతో అభివృద్ధి చేసిన కశింకోట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు.

105.80 లక్షల రూపాయల నాబార్డ్ నిధులతో అభివృద్ధి చేసిన డి.పి.ఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి ప్రారంభించారు. 72 లక్షలతో నాడు నేడు పథకం కింద అభివృద్ధి చేయనున్న డిపిఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. నాడు నేడు పథకం కింద 36 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేసిన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను అమర్నాథ్ ప్రారంభించారు. 21.60 లక్షల రూపాయలతో నాడు నేడు పథకం కింద అభివృద్ధి చేయనున్న జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలను అమర్నాథ్ ప్రారంభించారు. బజారు వీధిలోని ఎస్సీ కాలనీలో 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న రెల్లి కులస్తుల కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. బజారు వీధిలోని ఎస్సి కాలనీలో ఆరు లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. 9వ వార్డులోని 16 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణానికి మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు.

40 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని అమర్నాథ్ ప్రారంభించారు. 25 లక్షల రూపాయల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని అమర్నాథ్ ప్రారంభించారు. కశింకోట పట్టణంలో సుమారు 20 లక్షల రూపాయలు వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ ను అమర్నాథ్ ప్రారంభించారు.

**భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు**

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ కసింకోట మండలంలో అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కార దిశగా తీసుకు వెళుతున్నామని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు ఆయన వివరించారు. హైవే నుంచి వెదురుపర్తికి ప్రధాన రహదారి నిర్మాణం వారం రోజుల్లో పూర్తవుతుందని, ఇది కశింకోట ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉం టుందని ఆయన చెప్పారు. రానున్న కాలంలో కసింకోట మండలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలియజేశారు.

కశింకోట ప్రజలకు మరింత భద్రత కల్పించడానికి వీలుగా ప్రాంతంలో 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని దీనివలన ట్రాఫిక్ సమస్యలతో పాటు, అసాంఘిక కార్యక్రమాలను నివారించేందుకు వీలవుతుందని ఆయన చెప్పారు. ఈ సీసీ కెమెరాలను అన్ని గ్రామాలకు విస్తరించాలని ఆయన డీఎస్పీ సునీల్ కు సూచించారు.

అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ మాట్లాడుతూ కశింకోట మండలంలో సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయటం ముదావహమని అన్నారు. మంత్రి అమర్నాథ్ పట్టుదల, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చొరవ ఈ అభివృద్ధికి నిదర్శనమని ఆమె అన్నారు...

ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, కసింకోట జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు గున్నయ్య నాయుడు, కసింకోట మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, కసింకోట వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి, శ్రీను, కసింకోట సర్పంచ్ మంత్రి జయ రజిని, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ మలసాల కిషోర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురం విమానాశ్రయం భూముల సేకరణకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్



**అమరావతి:** విశాఖపట్నంలో ఏపీ హైకోర్టు జగన్ ప్రభుత్వానికి శుభవార్తను వినిపించింది. భోగాపురం విమానాశ్రయానికి సంబంధించి భూముల సేకరణకు హైకోర్టు గ్రీన్సిగ్నల్ ఇచ్చింది. వీటిపై దాఖలైన అనుమతులను కొట్టేసింది.కాగా నవంబర్ 11న విశాఖ పర్యటనకు వస్తున్న నరేంద్ర మోడీ 12న విశాఖపట్నంలో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ కూడా ఖరారైంది. కాగా ప్రధానమంత్రి కార్యాలయం భోగాపురం విమానాశ్రయంకు శంకుస్థాపన అంశాన్ని ఆయన కార్యక్రమాల జాబితాలో చేర్చలేదని సమాచారం. దీనిపై హైకోర్టులో కేసు నడుస్తుండటమే ఇందుకు కారణం.అయితే తాజాగా హైకోర్టు భోగాపురం భూసేకరణకు సంబంధించి దాఖలైన పిటిషన్లను కొట్టేయడంతో ఈ అంశాన్ని ప్రధాని మోడీ శంకుస్థాపన చేసే ప్రాజెక్టుల జాబితాలో చేర్చడానికి జగన్ ప్రభుత్వం కృషి చేస్తోంది. మొత్తం 14 ప్రాజెక్టుల వరకూ శంకుస్థాపనలో చేర్చినా వాటిలో 8 ప్రాజెక్టులకు మాత్రమే ప్రధాని కార్యాలయం అనుమతి ఇచ్చినట్టు సమాచారం. దీంతో మిగతా ప్రాజెక్టులను కూడా ఇందులో చేర్చేందుకు జగన్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.కాగా వాస్తవానికి భోగాపురం విమానాశ్రయానికి చంద్రబాబు ప్రభుత్వం 2019లోనే శంకుస్థాపన చేసింది. అయితే భూసేకరణకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది.భోగాపురం ఎయిర్పోర్టు భూసేకరణపై దాఖలైన పలు పిటిషన్లను హైకోర్టు నవంబర్ 4న కొట్టేసింది. గతంలో భూసేకరణ కోసం ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ను సవాల్ చేస్తూ ఈ పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. మొత్తం 2700 ఎకరాల భూసేకరణ కోసం ప్రభుత్వం గతంలో నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో 2200 ఎకరాలు విమానాశ్రయం కోసం మిగిలిన 500 ఎకరాలు అనుబంధ కార్యకలాపాల కోసం వినియోగించాలని నిశ్చయించింది. ఎయిర్పోర్టు కోసం సేకరించాల్సిన 2200 ఎకరాల్లో 2064 ఎకరాలు ప్రభుత్వం ఇప్పటికే సేకరించింది. మిగిలిన భూముల సేకరణలో ఇబ్బందులు తలెత్తాయి. ఇప్పుడు హైకోర్టు ఈ సమస్యను పరిష్కరించడంతో భూ సేకరణ పూర్తి కానుంది.హైకోర్టు తీర్పుతో భోగాపురం ఎయిర్ పోర్టు భూసేకరణలో తలెత్తిన ఇబ్బందులు సమసిపోవడంతో ప్రధాని మోడీ విశాఖ టూర్ లో దీనికి శంకుస్థాపన చేయించాలని జగన్ ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు ప్రధాని షెడ్యూల్లో భోగాపురం విమానాశ్రయానికి శంకుస్థాపనను కూడా చేర్చడానికి ప్రయత్నిస్తోంది.

## ఎయిర్ పోర్టుకు న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి



**విజయనగరం:** రాష్ట్ర హైకోర్టు శుక్రవారం వెలువరించిన తీర్పు ద్వారా భోగాపురం అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు నిర్మాణానికి న్యాయపరమైన అన్ని అడ్డంకులు తొలగినట్లేనని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. భూసేకరణకు సంబంధించిన తదుపరి ప్రక్రియలను పూర్తిచేయడంపై రెవిన్యూ యంత్రాంగం దృష్టి సారించిందని పేర్కొన్నారు. త్వరలోనే భోగాపురం అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి శంకుస్థాపన జరిగే అవకాశం వుందన్నారు. అయితే ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడి విశాఖ పర్యటనకు ఈనెల 11న వస్తున్న సందర్భంగా ఎయిర్‌పోర్టు శంకుస్థాపన వుండదని పేర్కొన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.సూర్యకుమారి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌లతో భోగాపురం ఎయిర్ పోర్టు అంశంలో కోర్టు తీర్పు ఇచ్చిన దృష్ట్యా తదుపరి చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎయిర్ పోర్టు, గిరిజన విశ్వవిద్యాలయాలకు త్వరలోనే మరో రోజున శంకుస్థాపన వుంటుందన్నారు. గిరిజన వర్శిటీ భూసేకరణలో భాగంగా రైతుల నుంచి పూర్తి స్థాయిలో అంగీకార పత్రాలు తీసుకోవలసి వుందన్నారు. నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, పునరావాసం, నిర్మాణ సంస్థ జి.ఎం.ఆర్.కు నిర్మాణం పనులకోసం భూమి అప్పగింత తదితర అంశాలపై మంత్రి సమీక్షించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కూడా పాల్గొన్నారు.

**ఫ్లై ఓవర్ భూములకు పరిహారంపై కలెక్టర్ నిర్ణయిస్తారు**

విజయనగరం పట్టణానికి సమీపంలో ద్వారపూడి వద్ద రైల్వే ట్రాక్ పై నిర్మిస్తున్న వంతెనకోసం తీసుకున్న భూములకు చెల్లించాల్సిన పరిహారాన్ని జిల్లా కలెక్టర్ నిర్ణయిస్తారని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. ఫ్లైఓవర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన యజమానులు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామితో కలసి మంత్రి బొత్స సత్యనారాయణను కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. తమకు న్యాయబద్ధంగా పరిహారం ఇప్పించాలని, తాము వాణిజ్య అవసరాలకు వినియోగించే భూమిని ఇచ్చినందున మార్కెట్ ధరలకు తగ్గట్టుగా పరిహారం ఇవ్వాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తన పరిధిలో వున్న మేరకు గరిష్ఠంగా ధరను నిర్ణయించి

(మిగతా 2లో)

## మెరుగైన నైపుణ్యాలలో ఉపాధి అవకాశాలు విస్తృతం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థులకు ప్రత్యక్ష జ్ఞానం, మెరుగైన నైపున్యాలు అందించడం వలన ఉపాధి అవకాశాలు విస్తృతం అవుతాయని ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ఆచార్య కె.రామ మోహన రావు అన్నారు. శనివారం ఉదయం ఎన్ఇపి 2020 ఇంప్లిమెంటేషన్ స్ట్రాటజీస్ ఫర్ క్వాలిటీ ఎన్‌హాన్స్‌మెంట్ అంశంపై నిర్వహిస్తున్న జాతీయ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దీనిని కార్యరూపంలో చూపుతూ 10 నెలల ఇంటర్న్‌షిప్‌ను అందిస్తున్న విధానం వివరించారు. అనుబంధ కళాశాలలు నాక్ గుర్తింపును పొందే విధానం వివరించారు. దీనిపై కళాశాలలకు అనేక అపోహలు, సందేహాలు ఉన్నాయనే అంశాన్ని ప్రస్తావిస్తూ వాటిని నివృత్తి చేశారు. కళాశాలకు అవసరమైన భవనం, తరగతిగదులు, మౌళిక వసతులు ఉన్న కళాశాలలు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. అదే సమయంలో బోధన సిబ్బంది అంశంలో సైతం ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. కరికులం అమలు చేసే బోధన సిబ్బంది ఉన్న ప్రతీ కళాశాల నాక్ గుర్తింపుకు వెళ్లవచ్చునన్నారు. ఐదేళ్ల కాలానికి నాక్ గుర్తింపును పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధానాలను వివరించారు.

వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రతీ అనుబంధ కళాశాల త్వరలో నాక్ గుర్తింపును సాధించాల్సిన అవసరం ఉందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ గ్లోబల్ మార్కెట్‌కు ఉపయుక్తంగా యువతను తయారు చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. టెక్నాలజీని విద్యలో మిళితం చేయాలని సూచించారు. వివిధ ర్యాంకింగ్ సంస్థలకు అందించే సమాచారంలో స్పష్టత, ఖచ్చితత్వం కలిగి ఉండాలన్నారు. రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ అందరికీ నాణ్యమైన విద్యను అందించడం నూతన విద్య విధానం 2020 లక్ష్యమన్నారు. నాలెడ్జ్ సూపర్ పవర్‌గా భారత్ నిలుస్తుందన్నారు. నాక్ గుర్తింపు నాణ్యతకు చిహ్నంగా నిలుస్తుందనే విషయం గుర్తించాలన్నారు.

కార్యక్రమంలో యూనివర్సిటీ లెవెల్ నాక్ చైర్మన్ ఆచార్య కె.రాంజీ, ఆచార్య పి.సునీత, ఆచార్య కె.సీతామాణిక్యం తదితరులు ప్రసంగించారు.

## భారత ప్రధాని పర్యటనకు చురుకుగా ఏర్పాట్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత ప్రధాన మంత్రి పర్యటనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటించాలని, జిల్లా కలక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున సంబందిత అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జివిఎంసి కమిషనర్ పి. రాజా బాబు, జాయింట్ కలక్టర్ విశ్వనాథ్, ఆంధ్రా యూనివెర్సిటీ వైస్ చాన్సలర్ ప్రసాద్ రెడ్డితో కలసి అంధ్రా యూనివెర్సిటీ గ్రౌండ్స్ లోని సభావేదికను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ మాట్లాడుతూ వేదిక నిర్మాణం, బారికేడ్లు, రక్షణకు సంబందించిన ప్రతి అంశంలోను జాగ్రత్తలు పాటించాలని ఎటువంటి పొరపాట్లు లేకుండా ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని అదికారులను ఆదేశించారు. వేదిక వద్ద వి.ఐ.పి లు కొరకు, మీడియా కొరకు, ప్రజలు కూర్చునేందుకు వీలుగా బారికేడ్లు

(మిగతా 2లో)

## నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రగతి పథంలో ప్రభుత్వ విద్యాసంస్థలు



**అముదాలవలస:** రాష్ట్రంలో విద్యారంగం ప్రగతి మార్గంలో పయనిస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు.ప్రజల కనీస అవసరాలు అయిన విద్య,వైద్యం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన నాడే నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు.ఇదే విషయాన్ని గుర్తురికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండు రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నారు. ముఖ్యంగా విద్యారంగం ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు పూర్తిస్థాయిలో ప్రక్షాళనకు నడుం బిగించారన్నారు.శనివారం మండలం వంజంగి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.1.25 కోట్ల అంచనాలుతో చేపట్టిన నాడు- నేడు పనులు ప్రారంభోత్సవానికి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమంలో స్పీకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు ఆధునీకరణ, సుందరీకరణ ద్వారా పూర్తిస్థాయి మౌలిక వసతులు సమకూర్చుకుంటూ, ఆహ్లాదకర వాతావరణాన్ని తలపిస్తున్నాయన్నారు. బైజూస్ వంటి అంతర్జాతీయ సంస్థతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన, అధునాతనమైన విద్యను అందించే క్రమంలో ఒప్పందం చేసుకుందన్నారు.దీని ద్వారా ప్రాథమిక స్థాయి నుండి సాంప్రదాయ విద్యాభ్యాసనతో పాటు,అధునాతన పాఠ్యాంశ అనువర్తనాలు అభ్యసన సాధ్యపడుతుందన్నారు.విషయ అంశాలతో పాటు,ప్రయోగిక పరిజ్ఞానం అలవర్చుకునే వీలుంటుంది అన్నారు.కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు తలదన్నేలా కనీస వసతుల కల్పనతో,అత్యున్నత స్థాయి బోధనతో ఉన్నత స్థాయి విద్యాసంస్థలుగా తీర్చిదిద్దడమే సీఎం అభిమతం అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను విద్యా వనరుల కేంద్రాలుగా తీర్చిదిద్దడమే సీఎం అభిమతమన్నారు.ఇదే ఆలోచనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్య రంగంలో పలు సంస్కరణలను తీసుకువచ్చారన్నారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్, బ్యాగులు, బూట్లు వంటి కనీస అవసరాలు కల్పించడం జరిగిందన్నారు.ఫర్నిచర్,ఎలక్ట్రిఫికేషన్, పాఠ్యాంశ బోధనకు ఆధునాతన బోర్డులు వంటివి ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాట్లు చేసేలా నాడు-నేడు కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు.

**గ్రామాభివృద్ధిని అడ్డుకోవడం తగదు:** గ్రామ అభివృద్ధిని అడ్డుకునేలా గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు వ్యవహరించడం తగదని స్పీకర్ తమ్మినేని పేర్కొన్నారు. గ్రామంలో కనీస మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు,తాను కట్టుబడి ఉంటే..పనులు చేపట్టకుండా ఉండేలా కోర్టులకు వెళ్లి అడ్డు తగలడం సరికాదన్నారు.దీని వలన గ్రామానికి రావలసిన నిధులు, దక్కాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సదరు వ్యక్తులు ప్రజా, గ్రామ అభివృద్ధిలను అడ్డుకునే చర్యలకు స్వస్తి పలకాలని తమ్మినేని

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

## ఎయిర్ పోర్టుకు న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి

చెల్లిస్తారని చెప్పారు.

**ఎమ్మెల్యే నిధుల నుంచి బొబ్బిలి రోడ్డు విస్తరణకు నిధులు**

శాసనసభ్యుల నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి బొబ్బిలి పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్థంభాల తొలగింపునకు అవసరమయ్యే నిధులను మంజూరు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్ శ్రీమతి సూర్యకుమారిని ఆదేశించారు. బొబ్బిలిలో రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్థంభాల తొలగింపునకు నిధుల మంజూరుపై మంత్రి రోడ్లు భవనాలు, మునిసిపల్, ఇ.పి.డి.సి.ఎల్. అధికారులతో సమీక్షించారు. విద్యుత్ స్థంభాల మార్పిడి చేపట్టేందుకు మరో రూ.20 లక్షలు అవసరం వుంటుందని విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులు మంత్రికి వివరించారు. బొబ్బిలి ఎమ్మెల్యే నిధుల నుంచి ఈ మొత్తం మంజూరు చేయాలని మంత్రి సూచించారు. విద్యుత్ స్థంభాల మార్పిడి పనులను త్వరగా చేపట్టాలని ఇ.పి.డి.సి.ఎల్. అధికారులను మంత్రి ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే శంబంగి చినప్పల నాయుడు, రోడ్లు భవనాల శాఖ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## భారత ప్రధాని పర్యటనకు చురుకుగా ఏర్పాట్లు

ఏర్పాటు చేయడంతో పాటు పార్కింగ్ సమస్యలు దృష్టిలో ఉంచుకోవాలని, పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి వచ్చిన ప్రతి వాహనాన్ని ఆయా ప్రదేశాలలో పార్కింగ్ అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్యం, త్రాగునీరు, మరుగుదొడ్లుతో పాటు విద్యుత్ మొదలైనవి తగిన విధంగా ఏర్పట్లు చేయాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులకు కలగకుండా చూడాలని జివిఎంసి ఇంజనీరింగ్, అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు, ఎ.డి.(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఆంధ్ర యూనివెర్సిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రగతి పథంలో ప్రభుత్వ విద్యాసంస్థలు

సూచించారు. లేదంటే ప్రజాక్షేత్రంలో ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్పకతప్పదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి,జెడ్పీటీసీ బెండి గోవిందరావు, వైస్ ఎంపీపీ మానుకొండ వెంకటరమణ పిఏసిఎస్ అధ్యక్షులు గురుగుబిల్లి శ్రీనివాసరావు డిసిఎంఎస్ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, స్థానిక సర్పంచ్ బెండి సత్యవతి, స్థానిక ఎంపీటీసీ టీ లక్ష్మి, స్థానిక మాజీ ఎంపీటీసీ పూజారి మన్మధరావు నాయకులు గురుగుపల్లి ప్రభాకర్ రావు, గురుగుబెల్లి నీలరావు, పొన్నాడ రాము, మొదలవలస జానకిరామ్, చల్లా సింహాచలం, ధన్నన సత్యనారాయణ, ఎన్ని రామచంద్రరావు, చిలకలపల్లి సురేషు, తిర్లంగి రామారావు, దాసు నాయుడు, తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.


## పీ.ఆర్ కళాశాలకు నూతన భవనాలు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ పట్టణంలో ఎంతో పేరుగాంచిన పీ.ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలకు నూతన భవనం, మరుగుదొడ్లను మనబడి నాడు-నేడు కార్యక్రమం కింద మంజూరు చేయడం జరిగిందని, త్వరలోనే శంకుస్థాపన చేసి, నిర్మాణ పనులు ప్రారంభిస్తామని జిల్లా కలెక్టరు డా కృతికా శుక్లా తెలిపారు.

శనివారం ఉదయం జిల్లా కలెక్టరు కృతికా శుక్లా కాకినాడ పట్టణ పరిధిలో వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ఆయా శాఖల ద్వారా నిర్వహిస్తున్న పనులను పరిశీలించి అధికారులకు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

ఇందులో భాగంగా తొలుత జిల్లా కలెక్టరు కృతికా శుక్లా.. రెవిన్యూ, మున్సిపల్ కార్పొరేషన్, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో కలిసి మిలటరీ రోడ్డు శారదాదేవి ఆలయ ప్రాంతంలోని చీడీలపార కాలువ, డ్రైన్ నిర్మాణ పనులను సందర్శించారు. ఈ ప్రాంతంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను ఆరా తీశారు. ముఖ్యంగా చీడీల పారలో మాస్టర్ ప్లాన్ ప్రకారం 80 అడుగుల రహదారి వేయగా, మిగిలిన ప్రాంతంలో దాదాపు 43 సామాజిక భవనాలకు కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టరు పరిశీలించి ప్రతి పాదిత పనులపై కార్పొరేషన్, రెవెన్యూ అధికారులతో చర్చించారు. ఆయా సామాజిక వర్గాలకు స్థలాలు కేటాయించిన అంశానికి సంబంధించిన వివరాలను టౌన్ ప్లానింగ్ అధికారులు జిల్లా కలెక్టరుకు వివరించారు. కొండయ్యపాలెం రైల్వే బ్రిడ్జికి అనుసంధానంగా నిర్మించిన 80 అడుగుల రహదారిని ఎస్వీరంగారావు విగ్రహం వరకు అనుసంధానం చేసే అంశంపై అధికారులతో కలెక్టరు చర్చించారు.

## ప్రధాని సభ విజయవంతం చేయడం మనల్ని మనం గౌరవించుకోవడమే



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):**విశాఖపట్నంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడానికి ఈనెల 11, 12 తేదీల్లో వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయడం దేశ పౌరులుగా మనల్ని మనం గౌరవించుకోవడమేనని టిటిడి చైర్మన్, వైఎస్సార్ సిపి ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. ప్రధాని సభ విజయవంతం కోసం పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 3 లక్షల మంది ప్రజలను సభకు సమీకరించి విశాఖపట్నం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి గట్టి మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ప్రధాని సభ విజయవంతం చేసుకోవడం మన బాధ్యత అని ఉద్ఘాటించారు..

# చంద్రబాబు సంక్షేమం కోసం కొబ్బరికాయలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని విశాఖపట్నం పార్లమెంట్ TNSF మరియు తెలుగు మహిళ కలిసి సంపత్ వినాయకుని గుడి వద్ద 108 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది.

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి కాన్వాయ్ పై రాళ్ల దాడిని ఖండిస్తూ మరియు చంద్రబాబు నాయుడు గారి భద్రతను మరింత పెంచాలని ఈరోజు సంపత్ వినాయకుని గుడి వద్ద 108 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. ఈ సందర్భంగా %చీూఖీ% పార్లమెంట్ అధ్యక్షులు ఎస్ రతన్ కాంత్ గారు, తెలుగు మహిళ పార్లమెంట్ అధ్యక్షురాలు అనంతలక్ష్మి గారు, క్రిస్టియన్ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఉరుకూటి డేవిడ్ గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యాలయాలపై వైసిపి దుండగులు కార్యాలయాల్ని ధ్వంసం చేసి సంవత్సరం కాలం ముగిసిన ఇంతవరకు డిజిపి కనీసం ఎటువంటి చర్యలు వారిపై తీసుకోలేదు. ఒక మాజీ ముఖ్యమంత్రి %%% కేటగిరి భద్రత ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిపై రాళ్ల దాడి జరిగితే ఇంతవరకు డిజిపి దానిపై ఎటువంటి స్పందన లేదు.

ఈ కార్యక్రమంలో %చీూఖీ% పార్లమెంట్ అధ్యక్షుడు ఎస్ రతన్ కాంత్, తెలుగు మహిళా పార్లమెంటు అధ్యక్షురాలు అనంతలక్ష్మి గారు, క్రిస్టియన్ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఊరుకుటి డేవిడ్, టిఎన్ఎస్ఎఫ్ కమిటీ సభ్యులు ప్రవీణ్, అవినాష్, వినయ్, మోహన్, సంతోష్, తెలుగు మహిళ కమిటీ సభ్యురాలు కేదర్ లక్ష్మి, లలిత, పద్మ, వెంకటలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ హయంలోనే గ్రామాల అభివృద్ధి జరిగింది: మాజీ మంత్రి కిడారి




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అరకు నియోజకవర్గం డుంబ్రిగూడ మండలం మారుమూల కోలపుట్టు పంచాయితి చంపగూడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు అధ్వర్యంలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌కు గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ హయంలోనే గ్రామాలు అభివృద్ధి జరిగిందని నేడు రాష్ట్ర ప్రభుత్వం కనీసం గ్రామాలకు పట్టించుకునే స్థితిలో లేదనీ నిత్వసర సరుకుల ధరలు పెంచి సామాన్య ప్రజలకు గుదిబండగా మారిందని రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వల్ల గిరిజనుల అభివృద్ధి కుంటుపడిందని గ్రామాల్లో ఒక్క సి.సి రోడ్డు,డ్రైనేజ్ పనులు చేసిన దాఖలాలు లేవని గిరిజన పక్షపాతి అని చెప్పుకునే జగన్ ప్రభుత్వం గిరిజనులను పట్టించుకునే నాథుడే లేరని అదే విధంగా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు బస్సు ఛార్జీలు నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలకు గుదిబండగా మారాయని పాదయాత్రలో ఇచ్చిన హామీలు మరిచరాని రాష్ట్రంలో ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో వైసిపి ప్రభుత్వనికి గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉందని రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వల్ల గిరిజన ప్రాంతంలో నిరుద్యోగులు శాతం అధికంగా పెరిగిపోయయని జి.ఓ నెం 3 గిరిజనుల గుండె కాయలాంటిదని అలాంటిది ఇప్పుడు ఉన్న గిరిజన ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు ఎంపీలు కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలవటం ఖాయమని అందరూ కలిసి కట్టుగా కృషి చేసి చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రి చేయడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేసి బలోపేతానికి కృషి చేయాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుబ్బారావు,అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు,అరకు పార్లమెంట్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి మండ్యగురు స్వామి,అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తామర్ల సత్యనారయణ,దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి కళావతి,టీడిపి నియోజకవర్గ అధ్యక్షులు నీరజ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కొర్ర నాగరాజు,కొర్రాయి పంచాయితి టీడీపీ సీనియర్ నాయకులు అడికటియ సుబ్బారావు,మండల టి ఎన్ ఎస్ ఎఫ్ ప్రతినిధులు సురేష్ కుమార్, ఆనంద రావు,ప్రవీణ్,మండల తెలుగు యువత అధ్యక్షుడు గాల్లోరి ప్రసాద్,టీడిపి సీనియర్ నాయకులు చంటి,రమేష్, దామోదర్,ధొన్ను,సునీల్, గంగాధర్, రాజు,కోలపుట్టు పంచాయితి టీడీపీ సీనియర్ నాయకులు గణేష్, దామోదర, లవకుశ,కృష్ణ,సూర్యారావు, కొలపుట్టు యుత్ నాయకులు మహిళలు కార్యకర్తలు అభిమానులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింహాచలం కొండ రక్షణ గోడ నిర్మాణానికి శంకుస్థాపన



**అరిలోవ, (విశాఖ సమాచారమ్):** సింహాచల భూముల ఆక్రమణలను నిరోధించడానికి శారదాపీఠం నిరంతర పోరాటం చేస్తోందని విశాఖ శ్రీ శారద పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి చెప్పారు. సింహాచలం కొండపై ఉన్న అరుదైన జంతుజాలాన్ని పరిరక్షించడం, అరుదైన వృక్ష జాతులను కాపాడడం కోసం సుమారు 25 కోట్ల రూపాయల వ్యయంతో చినగదిలి నుంచి, జ్ఞానానంద ఆశ్రమం వరకు సింహాచలం కొండ చుట్టూ 4.15 కిలోమీటర్ల నిడివిగల ప్రాంతంలో రక్షణ గోడ నిర్మాణానికి స్వరూపానందేంద్ర సరస్వతి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో స్వామి మాట్లాడుతూ సింహాచలం కొండ చుట్టూ ఉన్న ప్రాంతం చాలాకాలంగా ఆక్రమణలకు గురవుతోందని 575 ఎకరాల్లో ఉన్న ఈ కొండవాలు ప్రాంతాన్ని కాపాడాలని జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడే తాను సూచించానని అన్నారు. ఆక్రమణల నిరోధంతోపాటు, పంచ గ్రామాల సమస్య కూడా పరిష్కారం కావాలని శారదాపీఠం చాలాకాలంగా కోరుకుంటో%శీ%దని ఆ కోరిక నేడు కార్యరూపం దాలుస్తోందని స్వామి పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు నిత్యం సింహాద్రి అప్పన్న దర్శనానికి వస్తుంటారని, భక్తుల మనోభావాలతో పాటు, స్వామివారి ఆస్తులను కాపాడే ప్రభుత్వాలు నిలకడగా ఉంటాయని అన్నారు. రాజకీయాలకు అతీతంగా చేపట్టిన ఈ కార్యక్రమం రెండేళ్లలో పూర్తి కావాలని, దీనిని స్వామి భక్తులకు అంకితం చేస్తామని స్వరూపనదేంద్ర తెలియజేశారు. ఈ రక్షణ గోడ విశాఖ నగరానికి వన్నె తెస్తుందని అన్నారు. ఈ రక్షణ గోడ నిర్మాణానికి ఎంపీ విజయసాయిరెడ్డి విశేష కృషి చేశారని అన్నారు.

ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ఈ గోడ నిర్మాణానికి, ఎంపీ లార్డ్స్ నుంచి ఐదు కోట్ల రూపాయలు కేటాయించానని, అలాగే అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ మూడు కోట్ల రూపాయలు కేటాయించారని, మరో 16 కోట్ల రూపాయలను వివిధ కంపెనీల నుంచి సిఎస్ఆర్ నిధుల కింద సేకరించి త్వరితగతిని నిర్మాణ పనులు పూర్తి చేస్తామని చెప్పారు. ఇప్పటికే సింహాచలం కొండ చుట్టూ ఉన్న గోడ అక్కడక్కడ దెబ్బతిందని, దాని మరమ్మతు పనులను కూడా చేపడతామని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి వివిఎంఆర్డిఏ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, ఉత్తరాంధ్ర జిల్లాల వైయస్ఆర్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ సింహాచల భూములు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్ర, ఎంపీ మాధవి, అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, మేయర్ హరి కుమారి, వీఎమ్ఆర్డిఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, ఎమ్మెల్యేలు నాగిరెడ్డి, అదీప్ రాజ్, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, కలెక్టర్ మల్లికార్జున, ఉత్తర నియోజకవర్గం ఇన్చార్జి కేకే రాజు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్, విజయవాడ మధ్య రైళ్లు దారి మళ్లింపు

**విశాఖపట్నం, (రైల్వే పీఆర్వో):** దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని కాజీపేట-కొండపల్లి సెక్షన్‌లోని చెరువుమాధవరం స్టేషన్‌లో భద్రత సంబంధిత ఆధునీకరణ పనుల కారణంగా, దిగువ వివరించిన విధంగా కింది రైళ్లు దారి మళ్లించిన మార్గంలో నడపబడతాయి.

1. నవంబర్ 8, 9, 12, 14, 15 మరియు 16 తేదీల్లో విశాఖపట్నం నుంచి బయలుదేరే నంబర్ 18519 విశాఖపట్నం-ఎల్‌టిటి రైలు కాజీపేటను తాకకుండా విజయవాడ-గుంటూరు-పగిడిపల్లి మీదుగా మళ్లించిన మార్గంలో నడుస్తుంది. అయితే పైన పేర్కొన్న తేదీల్లో గుంటూరు రైల్వే స్టేషన్‌లో అదనపు స్టాపేజ్ అందించబడుతుంది.

2. నవంబర్ 10 మరియు 16 తేదీలలో షాలిమార్ నుండి బయలుదేరే 22849 షాలిమార్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ వరంగల్ మరియు కాజీపేటను తాకకుండా విజయవాడ-గుంటూరు-పగిడిపల్లి మీదుగా మళ్లించిన మార్గంలో నడుస్తుంది. అయితే పైన పేర్కొన్న తేదీల్లో గుంటూరు రైల్వే స్టేషన్‌లో అదనపు స్టాపేజ్ అందించబడుతుంది.

**రీషెడ్యూల్ చేయబడింది :** 1. రైలు నం. 18107 రూర్కెలా-జగ్దల్‌పూర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ 05.11.2022న రూర్కెలా నుండి బయలుదేరుతుంది, జత రైలు ఆలస్యంగా నడుస్తున్నందున దాని షెడ్యూల్ ప్రకారం 18.20 గంటలకు బయలుదేరడానికి బదులుగా 20.50 గంటలకు బయలుదేరుతుంది.

**పంచాంగం**

ఆదివారం 6-11-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : ద్వాదశి సా. 05.10
నక్షత్రం : ఉత్తరాభాద్ర రా. 11.58
వర్జ్యం : ఉ. 09.43 ల 11.18




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


# విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు



**శ్రీకాకుళం:** విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలలో భాగంగా శనివారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో విజిలెన్స్ డి.ఎస్.పి. ఎస్. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో " కరప్షన్ ఫ్రీ ఇండియా ఫర్ డెవలప్మెంట్ అను అంశం పై వివిధ రంగాలకు చెందిన అధికారులు తో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కె మన్మథ రావు, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కమిషనర్ యస్. విశ్వేశ్వరరావు, ఏ డీ. డ్రగ్స్ చంద్ర రావు , డీ. ఈ. ఈ. ఇరిగేషన్ సంతోష్ పాల్గొని, అవనీతి నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలు , ప్రజలకు అలసత్వం లేకుండా అంధించవలసినటువంటి సేవలు గురుంచి సెమినార్ కు హాజరైన సచివాలయ ఉద్యోగులకు వివరించినారు. ఈ కార్యక్రమములో శ్రీకాకుళం మున్సిపాలిటీ కి చెందిన వివిద సచివాలయలకు చెందిన ఉద్యోగులు తదితర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రధాన మంత్రి నగరంలో పర్యటన ఏర్పాట్లు పై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు వి. మణిరాం శనివారం తెలిపారు. ఈ నెల 11, 12 తేదీల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నగరంలో పర్యటనను దృష్టిలో ఉంచుకొని భద్రత, శానిటేషన్ తదితర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అత్యవసర సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో విశాఖపట్నం పోలీస్ కమీషనర్ సి.హెచ్.శ్రీకాంత్, విశాఖపట్నం జి.వి.ఎం.సి కమీషనర్ పి.రాజాబాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ కే.ఎస్.విశ్వనాథన్, నేవీ, పోలీస్, రెవిన్యూ, రెక్టర్ (ఆంధ్రా విశ్వవిద్యాలయం), సూపరింటెండెంట్ ఇంజనీర్ (రోడ్లు మరియు భవనాల శాఖ), ఇతర అధికారులు హాజరైనట్లు చెప్పారు.

# శిష్టి కరణాలను ఓబీసీలో చేర్చేందుకు కృషి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి ని శనివారం సీతమ్మధారలో వైయస్సార్సీపి ఆయన కార్యాలయంలో రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షులు ఎస్. ఎన్. కె. మహంతి , రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి .అరికితోట చంద్రమౌళి , రాష్ట్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ. జయతి ఉమామహేశ్వరరావు , రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు వంతరామ్ చంద్రమౌళి , ఎండాడ బ్రాంచ్ అధ్యక్షులు కల్లేపల్లి శంకర్ రావు లు మర్యాదపూర్వకంగా కలసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గ ద్వారా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి శిష్టకరణ కులాన్ని ఓబీసీ చేర్చుటకు తమ వంతు కృషి చేయాలని కోరారు. విజయ్ సాయి రెడ్డి స్పందిస్తూ ఈ సమస్యను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకో వెళ్లనున్నట్లు హామీ ఇచ్చారు.


వి-శాఖ సమాచారమ్
చదవండి చదివించండి
సెల్: 9393949345

# వి-శాఖ సమాచారమ్

ఆదివారం 6-11-2022


## వయస్సు దాటుతున్న వేళ

### మదిన ఉండాల్సిన విషయాలు

1. ఈ సమయం.. ఇన్నాళ్ళూ సంపాదించినదీ, దాచుకున్నదీ తీసి ఖర్చు పెట్టే వయసు. తీసి ఖర్చు పెట్టి జీవితాన్ని ఎంజాయ్ చెయ్యండి.

దాన్ని ఇంకా దాచి, అలా దాచడానికి మీరు పడిన కష్టాన్ని, కోల్పోయిన ఆనందాలనూ మెచ్చుకునేవారు ఎవరూ ఉండరు అనేది గుర్తు పెట్టుకోండి

2. మీ కొడుకులూ, కోడళ్ళూ మీరు దాచిన సొమ్ముకోసం ఎటువంటి ఆలోచనలు చేస్తున్నారో ?

ఈ వయసులో ఇంకా సంపాదించి సమస్యలనూ, ఆందోళనలూ కొని తెచ్చుకోవడం అవసరమా?

ప్రశాంతంగా ఉన్నది అనుభవిస్తూ జీవితం గడిపితే చాలదా?

3. మీ పిల్లల సంపాదనలూ, వాళ్ళ పిల్లల సంపాదనల గురించిన చింత మీకు ఏల? వాళ్ళ గురించి మీరు ఎంత వరకూ చెయ్యాలో అంతా చేశారుగా? వాళ్లకి చదువు, ఆహారం, నీడ, మీకు తోచిన సహాయం ఇచ్చారు. ఇపుడు వాళ్ళు వాళ్ళ కాళ్ళమీద నిలబడ్డారు. ఇంకా వాళ్ళకోసం మీ ఆలోచనలు మానుకోండి. వాళ్ళ గొడవలు వాళ్ళను పడనివ్వండి.

4. ఆరోగ్యవంతమైన జీవితం గడపండి. అందుకోసం అధిక శ్రమ పడకండి. తగిన మోతాదులో వ్యాయామం చెయ్యండి. (నడక, యోగా వంటివి ఎంచుకోండి) తృప్తిగా తినండి. హాయిగా నిద్రపోండి. అనారోగ్యం పాలుకావడం ఈ వయసులో చాలా సులభం, ఆరోగ్యం నిలబెట్టుకోవడం చాలా కష్టం. అందుకే మీ ఆరోగ్య పరిస్థితిని గమనించుకుంటూ ఉండండి. మీ వైద్య అవసరాలూ, ఆరోగ్య అవసరాలూ చూసుకుంటూ ఉండండి. మీ డాక్టర్ తో టచ్ లో ఉండండి. అవసరం అయిన పరీక్షలు చేయించుకుంటూ ఉండండి. (ఆరోగ్యం బాగుంది అని టెస్ట్ లు మానేయకండి)

5. మీ భాగస్వామికోసం ఖరీదైన వస్తువులు కొంటూ ఉండండి. మీ సొమ్ము మీ భాగస్వామితో కాక ఇంకెవరితో అనుభవిస్తారు? గుర్తుంచుకోండి ఒకరోజు మీలో ఎవరో ఒకరు రెండో వారిని వదిలిపెట్టవలసి వస్తుంది. మీ డబ్బు అప్పుడు మీకు ఎటువంటి ఆనందాన్నీ ఇవ్వదు. ఇద్దరూ కలిసి అనుభవించండి.

6. చిన్న చిన్న విషయాలకు ఆందోళన పడకండి. ఇప్పటివరకూ జీవితం లో ఎన్నో ఒత్తిడులను ఎదుర్కొన్నారు. ఎన్నో ఆనందాలూ, ఎన్నో బాధలూ చవి చూశారు. అవి అన్నీ గతం.

మీ గత అనుభవాలు మిమ్మల్ని వెనక్కులాగేలా తలచుకుంటూ ఉండకండి. మీ భవిష్యత్తును భయంకరంగా ఊహిచుకోకండి. ఆ రెండింటివలన మీ ప్రస్తుత స్థితిని నరకప్రాయం చేసుకోకండి. ఈరోజు నేను ఆనందంగా ఉంటాను.. ఉన్నాను అనే అభిప్రాయంతో గడపండి. చిన్నసమస్యలు వాటంతట అవే తొలగిపోతాయి .

7. మీ వయసు అయిపోయింది అనుకోకండి. మీ జీవిత భాగస్వామిని ఈ వయసులో ప్రేమిస్తూనే ఉండండి. జీవితాన్ని ప్రేమిస్తూనే ఉండండి. కుటుంబాన్ని ప్రేమిస్తూనే ఉండండి. మీ పొరుగువారిని ప్రేమిస్తూ ఉండండి.

"జీవితంలో ప్రేమ, అభిమానం, తెలివితేటలూ ఉన్నన్ని నాళ్ళూ మీరు ముసలివారు అనుకోకండి. నేను ఏమిచెయ్యగలనూ అని ఆలోచించండి. నేను ఏమీ చెయ్యలేను అనుకోకండి"

8. ఆత్మాభిమానం తో ఉండండి (మనసులోనూ, బయటా కూడా).

హెయిర్ కట్టింగ్ ఎందుకులే అనుకోకండి. గోళ్ళు పెరగనియ్యిలే అనుకోకండి. చర్మసౌందర్యం మీద శ్రద్ధ పెట్టండి. పళ్ళు కట్టించుకోండి. ఇంట్లో పెర్ఫ్యూమ్ లూ, సెంట్లూ ఉంచుకోండి. బాహ్య సౌందర్యం మీలో అంతః సౌందర్యాన్ని పెంచుతుంది అనే విషయం మరువకండి.

మీరు శక్తివంతులే!

9. మీకు మాత్రమే ప్రత్యేకం అయిన ఒక స్టైల్ ఏర్పరచుకోండి. వయసుకు తగ్గ దుస్తులు చక్కటివి ఎంచుకోండి. మీకు మాత్రమే ప్రత్యేకం అయినట్టుగా మీ అలంకరణ ఉండాలి. మీరు ప్రత్యేకంగా, హుందాగా ఉండాలి.

10. ఎప్పటికప్పుడు అప్ డేట్ గా ఉండండి. న్యూస్ పేపర్లు చదవండి. TV న్యూస్ చూడండి. ఫేస్ బుక్ , వాట్సాప్ లలో ఉండండి. మీ పాత స్నేహాలు మీకు దొరకవచ్చు.

11. యువతరం ఆలోచనలను గౌరవించండి.

మీ ఆదర్శాలూ, వారి ఆదర్శాలూ వేరు వేరు కావచ్చు. అంతమాత్రాన వారిని విమర్శించకండి

సలహాలు ఇవ్వండి, అడ్డుకోకండి. మీ అనుభవాలు వారికి ఉపయోగించేలా మీ సూచనలు ఇస్తే చాలు. వారు వారికి నచ్చితే తీసుకుంటారు. దేశాన్ని నడిపించేది వారే!

12. మా రోజుల్లో ... అంటూ అనకండి. మీరోజులు ఇవ్వే!

మీరు బ్రతికి ఉన్నన్ని రోజులూ " ఈరోజు నాదే" అనుకోండి

అప్పటికాలం స్వర్ణమయం అంటూ ఆరోజుల్లో బ్రతకకండి.

తోటివారితో కఠినంగా ఉండకండి.

జీవితకాలం చాలా తక్కువ. పక్కవారితో కఠినంగా ఉండి మీరు సాధించేది ఏమిటి? పాజిటివ్ దృక్పధం, సంతోషాన్ని పంచే స్నేహితులతో ఉండండి. దానివలన మీ జీవితం సంతోషదాయకం అవుతుంది.

కఠిన మనస్కులతో ఉంటే మీరూ కఠినాత్ములుగా మారిపోతారు. అది మీకు ఆనందాన్ని ఇవ్వదు. మీరు త్వరగా ముసలివారు అవుతారు.

13. మీకు ఆర్థికశక్తి ఉంటే, ఆరోగ్యం ఉంటే మీ పిల్లలతో మనుమలతో కలిసి ఉండకండి. కుటుంబ సభ్యులతో కలిసి ఉండడం మంచిది అని అనిపించవచ్చు. కానీ అది వారి ప్రైవసీకి, మీ ప్రైవసీకి కూడా అవరోధం అవుతుంది.

వారి జీవితాలు వారివి.

మీ జీవితం మీది.

తప్పని పరిస్థితుల్లో వారికి అవసరం అయినా, మీకు అవసరం అయినా తప్పక పిల్లలతో కలిసి ఉండండి.


## తపాలా శాఖలో శరవేగంగా ప్రీమియం నమోదు

### 399 రూపాయలకే ప్రీమియం నామినీకి పది లక్షలు పరిహారం



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆర్మీ, నేవీ, పోలీస్, ఎయిర్ ఫోర్స్ శాఖలలో పనిచేస్తున్న కార్మిక, కర్షకులు, 18 ఏళ్ల నిండి 65 ఏళ్ల లోపు ఉన్న ప్రతి ఒక్కరు ఏదైనా ప్రమాదాలలో గాయపడిన, మృతి చెందిన వ్యక్తులకు ఇన్సూరెన్స్ ప్రీమియం చాలా అవసరమని చింతపల్లి తపాల శాఖలో ఈ ప్రీమియం నమోదు చేపడుతున్నామని ఆ శాఖ ఇన్స్పెక్టర్ నక్క శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తమ శాఖ ద్వారా ప్రీమియం నమోదు చేసుకునేందుకు చొరవ చూపాలన్నారు. ఇప్పటికే ఎంతోమంది ఈ ప్రీమియంను సద్వినియోగం చేసుకున్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కువగా రహదారి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ ప్రమాదాలలో తీవ్ర గాయాల పాలై ఇంటి నుండి బయటకు రాలేని పరిస్థితులు ఉన్న అనేకమందికి ఈ ప్రీమియం ఆసరా అవుతుందని, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ ప్రీమియం 399 రూపాయలు చెల్లించి ప్రీమియం పొందితే ఆసుపత్రిలో సుమారు పది లక్షల వరకు ప్రీమియం ద్వారా చికిత్సకు సంబంధించి ఖర్చులు అందించనున్నామని ఆయన తెలిపారు. రహదారి ప్రమాదాలలో మరణిస్తే కుటుంబంలోని నామిని కి 10 లక్షలు రూపాయలు ప్రీమియం తపాల శాఖ ద్వారా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వాహనదారులు, అదేవిధంగా 18 నుంచి 65 ఏళ్లలోపు వయసుగల వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రీమియం నమోదు కొరకు చింతపల్లి తపాలా శాఖ పోస్ట్ మాస్టర్ పైల శ్రీనివాస్ ను ఫోన్ నెంబర్: 9440726594 లో సంప్రదించాలని ఆయన వివరించారు.

## ఎన్నికల కమిషన్ ఆదేశాలు బేఖాతర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల నమోదు కార్యక్రమంలో వాలంటీర్ల జోక్యం చేసుకోకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వాలంటరీలకు ఆదేశాలిస్తూ గ్రాడ్యు యేట్ చేసిన అభ్యర్థుల నుండి ఓట్లు నమోదు అప్లికేషన్లు సేకరిస్తున్నారని ఎన్నికల కమిషన్ ఆదేశాలను బేకాతర్ చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు కొణతాల వెంకటరావు ఘాటుగా విమర్శించారు. అధికార పార్టీ నాయకులు డీఈవోలపై ఒత్తిడి తీసుకొచ్చి దొంగ ఓట్లు నమోదు చేయి స్తున్నారని నీతి నిజాయితీగా పనిచేస్తున్న అధికారులను వారికి సహకరించకపోతే బదిలీ చేస్తున్నారని జగన్ రెడ్డి నిరంకుశ పాలనకు నిదర్శనమని రాత్రికి రాత్రి వందల సంఖ్యలో నమోద జరుగుతు న్నాయని రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ప్రభుత్వం హైజాక్ చేస్తుందని ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని వెంకటరావు డిమాండ్ చేశారు. దొంగ ఓట్ల విషయంలో సరైన సమయంలో నిర్ణయం తీసుకోకపోతే ఎన్నికల వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని వెంకటరావు పేర్కొన్నారు. అర్హత లేని వారిని ఓటర్లగా నమోద చేయాలని వైసిపి ఉత్తరాంధ్ర ఇన్చార్జి వై వి సుబ్బారెడ్డి నియోజకవర్గంలో 500 చొప్పున ఒక్కొక్క నాయకుడు ఓట్లు నమోదు చేసి తన కార్యాలయానికి అందించాలని ఆదేశాలు ఇచ్చినట్లుగా విశ్వసనీయంగా తెలిసిందని వెంకటరావు అన్నారు.అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్సీ ఓటర్ల నమోదలో సచివాలయాల ఉద్యోగులు వాలంటీర్లపై అధికార పార్టీ నాయకులు ఒత్తులు కొనసాగుతూనే ఉన్నాయని ఓటర్లు స్వయంగా తహసీల్దార్ కార్యాలయానికి ఇస్తామని చెప్పినప్పటికీ మాకు ఇవ్వాలని మాకు టార్గెట్ లు ఉన్నాయని సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు బదులిస్తున్నారని సేకరించిన అప్లికేషన్ అన్నింటిని అధికార పార్టీ నాయకులకు చేరవేస్తున్నారని వెంకటరావు విమర్శించారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఎన్నికలు కమిషనర్ కు లికిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తున్నామని వెంకటరావు తెలిపారు.

## రేషన్ డిపోలలో కందిపప్పు పంచదారలకు ప్రభుత్వం మొండి చెయ్యి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లాలో గత మూడు మాసాల నుండి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇవ్వవలసిన కందిపప్పు పంచదార వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు చేరడం లేదని ఇది ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిలువుటద్దమని మాజీ శాసనమండలి సభ్యులు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు విమర్శించారు. పంచదార బహిరంగ మార్కెట్లో కందిపప్పు,పంచదార, ధరలు పెరగడం రేషన్ డిపోలో నిల్వలు అందుబాటులో లేకపోవడంతో వినియోగదారులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రేషన్ డిపోలో కందిపప్పు 67 రూపాయలకే విక్రయిస్తుండగా మార్కెట్లో దాని విలువ 120 నుండి 140 వరకు ధరలు ఉన్నాయని అదేవిధంగా రేషన్ డిపోలో కిలో పంచదార 34 రూపాయలు ఉంటే మార్కెట్లో 45 నుండి 48 రూపాయలకు విక్రయిస్తున్నారని మార్కెట్లో ధరలు పెరుగుతుండగా ప్రజా పంపిణీ ద్వారా ఇవ్వవలసిన కందిపప్పు పంచదార ఇవ్వక పోవడంతో వినియోగదారులు అధిక ధరలతో కొనవలసిన పరిస్థితి ప్రభుత్వం కల్పించిందని నాగ జగదీష్ మండిపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పౌరసరఫరాల శాఖ రేషన్ డిపోల ద్వారా అన్ని రకాల సరుకులు పంపిణీ జరిగేదని వైసీపీ రివర్స్ ప్రభుత్వం వల్ల రేషన్ డిపోల ద్వారా తీవ్ర అద్వానంగా తయారయిందని నాగ జగదీష్ అన్నారు. నవంబర్ నెలలో డీలర్లు కందిపప్పు పంచదారలకు డీడీలు చెల్లించిన సగం సరుకులు కూడా చేరలేదని ఇప్పటికే వీధుల్లో రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుందని లబ్ధిదారులకు కందిపప్పు పంచదార లేదని వాలంటీర్లు చెబుతున్నారని పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా శాసనసభలో ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని ఇస్తామని ప్రకటనలకే పరిమితం అయిందని అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత బియ్యాన్ని డిసెంబరు వరకు ప్రకటించిన నేపథ్యంలో వాటిని కూడా సకాలంలో పంపిణీ చేసే ఏర్పాటు చేయడంలో కూడా ప్రభుత్వ విఫలమైందని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. విలేకరుల సమావేశంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ పార్లమెంట్ కమిటీ సభ్యులు మల్ల శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఐటీడీఏ సహకారంతో నిర్వహిస్తున్న మెగా సదరం శిబిరానికి విశేష స్పందన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** చింతపల్లి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సదరం శిబిరంలో మొదటి రోజైన శుక్రవారం నాడు జిల్లాలోని పలు మండలాల నుంచి అధిక సంఖ్యలో దివ్యాంగులు, వికలాంగులు చేరుకోగా, మారుమూల ప్రాంతాల నుంచి పోలీస్ శాఖ ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తూ అనేక మందిని శిబిరానికి తీసుకువచ్చారు. గతంలో ఏజెన్సీలోని దివ్యాంగులు లేదా వికలాంగులు సదరం సర్టిఫికెట్ నిమిత్తం వ్యయ ప్రయాసలకోర్చి మైదాన ప్రాంతాలకు లేదా విశాఖపట్నం కే జీ హెచ్ వెళ్లి దరఖాస్తు చేసుకునేవారు అయినా మూడు నెలల సమయం పట్టేది. చాలా గిరిజన గ్రామాలలో వివిధ వైకల్యాలు కలిగి సదరం ధ్రువీకరణ పత్రం లేక వివిధ ప్రభుత్వ పథకాలకునోచుకోలేకపోతున్నారు. కాగా నేడు పోలీస్ శాఖ, ఐటీడీఏ సహకారంతో ఉచితంగా నేరుగా శిబిరానికి వెళ్లి కేవలం మూడే మూడు గంటల్లోనే సదరం సర్టిఫికెట్ను పొందుతున్నామని హర్షం వ్యక్తం చేస్తున్నారు అక్కడికి వచ్చిన దివ్యాంగులు. చెవిటి, మూగ, అంధత్వం, మతిస్థిమితం, ఎముకలు వంటి పలు విభాగాలకు చెందిన నిపుణులైన 15 మంది డాక్టర్ల బృందంతో ప్రత్యేక గదులను ఏర్పాటు చేసి, అక్కడికక్కడే పరీక్షలు నిర్వహించి వారి యొక్క వైకల్య స్థాయిని బట్టి తక్షణమే సదరం సర్టిఫికెట్ను ఇచ్చే విధంగా చర్యలు చేపడుతుండటంతో అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సదరం ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న గ్రామ వార్డు సచివాలయ కమిషనర్ వికాస్ మర్మత్ మాట్లాడుతూ ఏజెన్సీలోని నిరుపేద గిరిజనులైన దివ్యాంగులు, వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఈ మెగాసదరం శిబిరం ఎంతగానో తోడ్పడుతుందని, తక్కువ వ్యవధిలో సదరం సర్టిఫికెట్ పొంది ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు పథకాలకు అర్హులవుతారని ఆయన అన్నారు.

సదరం శిబిరం అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, అలాగే ఐటీడీఏ పీఓ రోణంకి గోపాల కృష్ణ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని, వారి కృషి ఫలితంగా నేడు అనేక మంది సదరం సర్టిఫికెట్లు పొందగలుగుతున్నారని అన్నారు. అనంతరం చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాలలో వివిధ వైకల్యాలతో అనేకమంది ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, మారుమూల ప్రాంతాల్లోని అనేకమందికి సదరం ధ్రువీకరణ పత్రం లేక ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ పథకాలకు దూరమవుతున్నారని, వీటిని గుర్తించి ప్రభుత్వ సహకారంతో ఈ సదరం శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.

## సురక్షిత బ్యాంకింగ్ పట్ల అవగాహన ర్యాలీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రజలకు సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులపై అవగాహన కలిగించేందుకు జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమం లో భాగంగా బ్యాంకు ఉద్యోగులు ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి పూడిమడక రోడ్డు వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. అంతర్గత ఫిర్యాదుల పరిష్కార విధానం, సైబర్ నేరాల పట్ల అవగాహన మొదలైన విషయాలపై నినాదాలు ఇస్తూ ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో లీడ్ బ్యాంకు మేనేజర్ కే.సత్యనారాయణ, యు.బి.ఐ. మేనేజర్ జి.రవి కిషోర్, రిటైర్డ్ ఎస్బిఐ డైరెక్టర్ విజయ్ కుమార్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## మరమ్మతుల పనులు పరిశీలన



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 74 వ వార్డు పరిధిలో ఉన్న అన్ని కొలనీలలో దెబ్బతిన్న కాలువలు, డ్రైనేజీలు, మంచినీళ్ల పైపుల మరమ్మతు పనులను శనివారం వార్డు కార్పొరేటర్, విశాఖ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. వార్డులో వివిధ ప్రాంతాలలో దెబ్బతిన్న కాలువలు, డ్రైనేజీలు, వాటర్ పైపుల లికేజుల వల్ల తరచూ ప్రజలు ఇబ్బంది పడుతున్న సంగతి స్థానిక నాయకులు, యువత ద్వారా తెలుసుకున్న కార్పొరేటర్ వంశీ రెడ్డి తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే మరమ్మత్తు పనులు చేపట్టారు. మరమ్మతు పనులలో జాప్యం చేయవద్దని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు వై ఎస్ ఆర్ సిపి నాయకులు, వివిధ గ్రామాల పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాంబేకాలనీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో అన్న సమారాధన



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 65 వ వార్డు వాంబే కాలనీ కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్, శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి ట్రస్ట్ బోర్డు మెంబర్ 76 వార్డు వైసీపీ ఇన్ చార్జ్ దొడ్డి రమణ నేతృతంలో శనివారం సంమింగి అప్పలనాయుడు , జయశ్రీ,తెబుడి శంకర రావు, ఎస్.కె. అజీర్,పితాని అప్పలరాజు, తేబుడి చొక్కరావు వారి ఆర్థిక సహాయంతో వాంబేకాలనీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఘనంగా అన్నసమారాధన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యలుఅతిదిగా 76వ వార్డి ఇంచార్జ్ శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ దొడ్డి రమణ, గాజువాక నియోజకవర్గ బిజెపి కో ఆర్గనైజర్ కరణం రెడ్డి నరసింగరావు విచ్చేసి వారి చేతుల మీదుగా అన్న సమారాధన కార్యక్రమం జరిపించారు.ముఖ్య అతిథిలు మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని స్వామి వారిని వేడుకుందాం అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇవ్వాలనుకున్న దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించాలని కోరారు. అనంతరం అనంతరం గాజువాక నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కరణం రెడ్డి నర్సింగ్ రావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం నా వంతు సహాయ సహకారాలు ఇప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ సైనికుల సెల్ కన్వీనర్ హనుమంతరావు,పెంటకోట.పైడిరాజు ,గునా శ్రీనివాసరావు, పండురి రామారావు,తిప్పల స్వాతి,పద్మ, సావిత్రి, లక్ష్మి, సరోజినీ,నాగమణి, స్వాతి, లోవరాజు, రాము,కవిత, సొంతశ్,వరలక్ష్మి ,సాజన్ సింగ్,దశరథ్ సింగ్, అనార్కాళీ,మంగ, ఆనంద్ సింగ్ శ్రీరామ వెంకటేశ్వర కోలాటం గ్రూప్ సభ్యులు తదితరులు అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం చెల్లిస్తున్న హెల్త్ అలవెన్స్ రికవరీ నిర్ణయం వెనక్కి తీసుకోవాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** నవంబర్ ఐదు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పార్వతిపురం మన్యం పట్టణ అధ్యక్షులు సింహాచలం అధ్యక్షతన సుందరయ్య భవనములో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొర్రెల వెంకట రమణ యమ్మల మన్మధరావు మాట్లాడుతూ. జనవరి నుండి ఇప్పటి వరకు ఇచ్చిన హెల్త్ అలవెన్స్ రికవరీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చాలా అన్యాయం అని దీనిని ప్రభుత్వం ఉపసంహరించి కోవాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేస్తుందని అన్నారు 2019 ఆగస్టు నుంచి కార్మికులకు హెల్త్ అలవెన్స్ చెల్లిస్తుందని 2022 చెల్లించేందుకు ప్రభుత్వం నిరాకరించడంతో జేఏసీ అధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయడంతో ప్రభుత్వం దిగివచ్చి బకాయిలతో సహా చెల్లించాలని నిర్ణయం తీసుకొని ఇప్పుడు జనవరి నుంచి రికవరీ చేయాలని గత నెల 22న ప్రభుత్వం ఆదేశాలవడం చాలా దారుణమని దీనిని వెంటనే ఉపసంహరించుకొని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని లేకపోతే భవిష్యత్తులో ఉద్యమం చేపట్టవలసి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి .మల్లేష్. శ్రీను. శివ. తదితరులుకార్మికులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి విశిష్టత



కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమను కార్తీక పౌర్ణమి అంటారు ఈ కార్తీక పౌర్ణమి అనేది హరి, హారులకు అత్యంత ప్రీతికరమైన మాంసం . అన్ని మాసాల్లోను ఈ కార్తీక మాసానికి ఒక ప్రత్యేకత కలిగిన మాసమని వేదాలు, పురాణాలు చెబుతున్నాయి.

'శివునికి , విష్ణువునకు ఇద్దరికీ ఎంతో ఇష్టమైన మాసం కావున , కావున మానవాళికి వారిద్దరిని కొలిచి తరింస్తే వారి శుభ అనుగ్రహం పొందడానికి తగిన మాసమని దీనికి ఎంతో 'ప్రాశస్త్యం' కలిగినది అని పురాణాలుతెలుపుతున్నాయి. ఈ మాసంలో ప్రతి దినమూ పవిత్రమైనదే.

సోమవారాలు, రెండు ఏకాదశులు, శుద్ధ ద్వాదశి, పౌర్ణమి దినాలు ఒకదానికంటే మరొకటి అధిక ప్రభావవంతమైనవి. నెలరోజులూ చేసే కృత్యాల ఫలితం ఒక ఎత్తు, పౌర్ణమి నాటి కృత్యాల ఫలితం ఒక్కటీ మరొక ఎత్తుబీ అందువల్ల అనేక వ్రతాలు, పూజలు, కృత్యాలకు, దై్వారాధనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలనీ పురాణాలు వివరిస్తున్నాయి.

ఈరోజు దీపారాధనకు విశేష ప్రాముఖ్యముంది. శివ, విష్ణు దేవాలయాలు రెండింటా దీపాలు వెలిగిస్తారు. విష్ణు ఆలయాల్లో గోపురం మీద, ధ్వజస్తంభం ఎదుట, తులసికోట దగ్గర, దేవుడి సన్నిధిలోనూ ప్రమిదల్లో, ఉసిరికాయలమీద,బియ్యం పిండితో చేసిన ప్రమీదలలో దీపాలు వెలిగించాలి. ఈ దీపాలను చక్కగా కుంకుమ, పూలతో అంకరించుకొని వెలిగించాలి.

శివాలయాల్లో ధ్వజస్తంభం మీద నందాదీపం పేరుతో అఖండదీపాన్ని, ఆకాశదీపం పేరుతో ఎత్తైన ప్రదేశాల్లో భరిణలతో (కుండలు, లోహపాత్రలతో తయారుచేసి) వేలాడదీస్తారు. అరటి దొన్నెల్లో దీపాలు వెలిగించి చెరువులలో,నదులలో మొదలగు జల వనరుల్లో విడిచి పెడతారు. ఇలాచేయడం పుణ్యప్రదము,అష్టశ్వర్యాలు కలుగుతాయి. వైజ్ఞానిక పరంగా ఆలోచించి చూడగా ఈ కార్తీక దీపాలను వెలిగుంచే అనేక దీపాలవల్ల వాటినుంచి వచ్చే వాయువుల వల్ల వాతావరణంలో కాలుష్యాన్ని తగ్గించి, వాతవరణ శుద్ధి అవుతుంది తద్వారా మనకు ఆరోగ్యం చేకూరుతుంది. ఈరోజు ఆచరించే వ్రతాలలో భక్తేశ్వర వ్రతం ఒకటి. ఇది స్త్రీలకు సౌభాగ్యం కలిగిస్తుంది. భక్తురాలి కోరికను మన్నించి వరాలిచ్చే వ్రతం కాబట్టి దీనికీపేరు. ఇది ప్రాచుర్యంలోకి రావడానికి ఒక కథ ఉంది. పాండ్యుడు, కుముద్వతి దంపతులు సంతానార్థం శివుని ఆరాధించి ప్రత్యక్షం చేసుకున్నారు. వారుచేసిన ఆరాధనలోని చిన్నలోపంవల్ల సరైన వరం ఇవ్వదలచుకోలేదట శివుడు. అందుకే 'అల్పాయుష్కుడు, అతిమేధావి అయిన కొడుకు కావాలా... పూర్ణాయుష్కురాలు, విధవ అయిన కుమార్తె కావాలా అని అడిగితే- కుమారుణ్నే కోరుకున్నారా దంపతులు. అతడి వయసు పెరుగుతున్న కొలదీ వారిలో గుబులూ జోరెత్తుతోంది. ఆ సమయంలో శివభక్తి పరాయణురాల్కైన అలకాపురి రాజకుమార్తెపై వారి దృష్టిపడింది. అమె పిలిస్తే శివుడు పలికేటంత భక్తి, శక్తి కలదని విన్నారా దంపతులు. ఆ పిల్లను తమ కోడలిగా చేసుకుంటే తమబిడ్డనుపూర్ణాయుష్కుడిగా మార్చే బాధ్యత అమె చూసుకుంటుందని ఆలోచించి అలాగే చేశారు. వివాహమైన కొన్నాళ్లకే భర్తకోసం యమభటులు వచ్చేసరికి విషయం తెలుసుకుందా సాధ్వి. తక్షణమే తనభక్తి ప్రభావంతో శివుని ప్రార్థించి ప్రత్యక్షం చేసుకుని భర్తను పూర్ణాయుష్కుడిగా మార్చుకునే వరం పొందిందని పురాణ కథనం. ఈ పౌర్ణిమకు త్రిపుర పూర్ణిమ అని మరొకపేరు. తారకాసురుడి ముగ్గురు కుమారులూ బ్రహ్మను మెప్పించి, ఎక్కడికైనా స్వేచ్ఛగా సంచరించగలిగే మూడు పురాలను వరంగా పొందారు. ఎవరివల్లా మరణం లేకుండా వరంకోరారు. అది సాధ్యం కాదన్నాడు బ్రహ్మ. అలాగైతే రథంకాని రథంమీద, విల్లుకాని విల్లుతో, నారికాని నారి సారించి, బాణంకాని బాణం సంధించి, మూడు నగరాలూ ఒకే సరళరేఖలోకి వచ్చాక ఒకే బాణంతో ముగ్గురినీ ఏకకాలంలో కొడితేనే మరణం సంభవించేలా వరం కోరారు. ఇవ్వక తప్పలేదు బ్రహ్మకు. ఆ వర బలంతో పట్టణాలతో సహా సంచారంచేస్తూ లోకాలన్నింటా కల్లోలం సృష్టిస్తున్నారు. వివిధ లోకవాసులు బ్రహ్మకు మొర పెట్టుకున్నారు. వరం ఇచ్చింది తానే కాబట్టి ఏమీ చేయలేనన్నాడు. విష్ణువు దగ్గర కెళ్ళమని ఉపాయం చెప్పాడు. విష్ణువు కూడా తనకా శక్తిలేదని, వారిని వెంటపెట్టుకుని శివుడి దగ్గరకు వెళ్లాడు. దేవతలందరూ సహకరిస్తే తానీపని చేయగలనన్నాడు శివుడు. ఆ మాటతో భూమి రథం కాని రథంగా మారింది. మేరు పర్వతం విల్లుకాని విల్లుగా, ఆదిశేషువు అల్లెతాడు కాని అల్లెతాడుగా, శ్రీమహావిష్ణువు బాణం కాని బాణంగా మారారు. వీరందరి సమాహార శక్తితో శివుడు త్రిపురాసురులను (మూడు పట్టణాల యజమానుల్కైన రాక్షసులను) సంహరించాడని, అందువల్ల ఈ పేరు వచ్చిందనీ పురాణ కథనం. ఈరోజు చేసే స్నానం, దీపారాధన, ఉపవాసం లాంటి అన్నింటిలోనూ ఆరోగ్య, ఆధ్యాత్మిక భావనలు అంతర్లీనంగా ఉన్నాయి. ఈ మాసమంతా సూర్యోదయానికి ముందే తలస్నానం చేయడం వలన ఈ కాలపు వాతావరణ పరంగా మనకు ఎంతో ఆరోగ్య ప్రదం. ప్రస్తుత



కాలంలో ఉద్యోగాల బిజిలో కాని ఇతర ఏ కారణం చేతనై్నా రోజు దేవుని పూజించి దీపారాధన చేసే టైం లేనివారు ఆచరించలేని వారు ఈ పౌర్ణమినాడు ఆచరిస్తే చాలు, నెలంతా చేసిన ఫలితం కలుగుతుంది. ఈ రోజున స్త్రీల కోరకు ప్రత్యేకంగా ఉపవాసం గురించి శాస్త్రాలు చెబుతున్నాయి . పగలంతా ఉపవాసం ఉండి, రాత్రి దీపారాధన చేసి, చలిమిడిని చంద్రుడికి నివేదించి, ఫలహారంగా స్వీకరించాలని చెబుతాయి . ఇలాచేయడం వల్ల కడుపు చలవ (బిడ్డలకు రక్ష) అని పెద్దలంటారు. ఆరోగ్యపరంగా చూస్తే- ఇలా చేయడం వల్ల గర్భాశయ సమస్యలు దరిచేరవని ఆయుర్వేద శాస్త్ర కథనం. శివాలయాల్లో జరిపే జ్వాలాతోరణం ఈ రోజుకు మరో ప్రత్యేకత. ఇంకా ప్రాంతీయ, ఆచార వ్యవహారాల భేదంతో అనేక వ్రతాలు, పూజలు, నోములు చేస్తారీ రోజు. వాటిలో వృషవ్రతం, మహీఫలవ్రతం, నానా ఫలవ్రతం, సౌభాగ్యవ్రతం, మనోరథ పూర్ణిమావ్రతం, కృత్తికా వ్రతం లాంటివి ముఖ్యమైనవి. వీటితోపాటు లక్షబిల్వార్చన, లక్షప్రదక్షిణ, లక్షవత్తులు, లక్షరుద్రం లాంటి పూజలూ చేస్తారు ఈ రోజు.

నేడు ప్రత్యేకంగా చేయవలసినవి : దైవ దర్శనం , దీపారాధన , దీపదానం , సాలగ్రామ దానం , దీపోత్సవ నిర్వహణ ఈ రోజు విశేష శుభ ఫలితాలను అనుగ్రహిస్తాయి అని కార్తీక పురాణంలో పేర్కొనబడినది. ఎవరి శక్తి సామర్థ్యాలను బట్టి హరి హారులను సేవించి వారి కారుణ కటాక్షాలు పొందండి. వీరిని ఎంత నిష్ఠతో తరిస్తే అంత శుభఫలితాలు ఉంటాయి,

# జాతీయ స్థాయిలో సూఫీ క్షేత్రాల అనుసంధానం

పీర్ జాదా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ తాజ్ ఖాదరీ

ఇస్లామీయ మార్మిక వాదానికి మరోపేరే సూఫీవాదం. దైవభీతి స్థానంలో దైవప్రేమను పాదుగొల్పటమే సూఫీతత్వం. సారాంశంలో సూఫీతత్వం ప్రేమతత్వం - ప్రేమ మార్గం. ఇందులో కుల మతాలకు తావు లేదు. అన్ని మతాలలోనూ తనదైన ప్రేమ తత్వం - ప్రేమ మార్గం ఉంది. సకల మతాల ప్రేమతత్వ సారమే చీమలపాడు సూఫీ ధర్మక్షేత్రం సంస్థాపకులు, బాబె బొగ్దాద్ ప్రతిష్ఠాత సూఫీ హజరత్ ఖాజా బాబా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ అవులియా వారి సిద్ధాంతం. బాబా వారి సిద్ధాంతాలు, ఆదర్శాలు, ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళటమే తమ లక్ష్యం అంటున్నారు వారి ఆధ్యాత్మిక వారసులు, చీమలపాడు బాబె బొగ్దాద్ నూతన పీఠాధిపతి సజ్జాదా నషీన్ పీర్ జాదా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ తాజ్ ఖాదరీ... బాబా వారి చరిత్రాత్మక ప్రప్రథమ ఉరుసు మహోత్సవం సందర్భంగా వారి అభిప్రాయాలు వారి మాటల్లోనే....

పీర్ జాదా ఖాజా గారూ... నమస్కారం...

నూతన పీఠాధిపతిగా మొదటి సంవత్సరం ఎలా గడిచింది?

నమస్తే... నన్ను అర్హుడుగా భావించి పవిత్రమైన ఈ పీఠం మీద పట్టాభిషిక్తుణ్ణి చేసిన మా కుటుంబ సభ్యులకు, మరీముఖ్యంగా మా అగ్రజులు అన్నయ్య ముహమ్మద్ జాఫర్ సాదిఖ్ ఖాదరీ గారికి సవినయంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

అందరికీ తెలిసిందే. అల్లాహ్ కటాక్షం, బాబా ఆశీస్సులవల్ల నేను జీవన భీమా సంస్థ - ఎల్ ఐ సి లో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించ గలిగాను. నేను హైదరాబాదులో పని చేస్తున్న కాలంలో బాబా చీమలపాడు వచ్చేయమని ఆదేశించారు. ఒక వైపున దర్బారు నిర్వహణ తదితర వ్యవహారాలు చూసుకుంటూ, మరోవైపున భీమా కంపెనీ పెట్టిన లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేస్తూ వచ్చాను. నా విజయాలకు కారకులైన నా పాలసీ హోల్డర్ లకూ, ఎల్ ఐ సి ఉన్నతాధికారులకు కూడా ఈ సందర్భంగా నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

పీఠాధిపతిగా వుంటూకూడా ఎల్ ఐ సి పనులు చూసుకుందామని అనుకున్నానుగానీ ఈ యేడాది అనుభవం తరువాత అది అసాధ్యం అనిపిస్తుంది. కేవలం సంస్థ బలవంతం వల్ల ఇంకా కొనసాగుతున్నాను. అధికారులను అధికారులను ఒప్పించి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తాను.

అయితే ఈ ఏడాది కాలంలో చేయగలిగిన మేరకు శక్తివంచన లేకుండా చేయగలిగాం. దర్బారులో అన్న ప్రసాదాలు ఎటువంటి విఘ్నం లేకుండా జరిగిపోతున్నాయి. విజయనగరం బాబా ఖాదర్షా అవులియా ఉరుసు, కర అగ్రహారం బాబా ఫరీద్ మస్తాన్ అవులియా ఉరుసు, నాగపూర్ బాబా తాజుద్దీన్ అవులియా ఉరుసు సందర్భంగా బాబా అతావుల్లా అవులియా ప్రతినిధిగా వారు పాటించిన సకల మర్యాదలను భక్తిప్రపత్తులతో పాటించగలిగాం. బాబా వారి భక్తులు,. అనుయాయుల సహకారంతోనే ఇవన్నీ చేయగలిగాం.

ఏ విషయంలో అయినా బాలారిష్టాలు కొన్ని ఉంటాయి. తప్పదు. సహనంతో సమస్యల్ని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్ళాలి. అన్నింటికన్నా ముఖ్యం బాబాగారి పేరు దుర్వినియోగం కాకుండా చూసుకోవటం, వారి ప్రతిష్ఠకు ఎటువంటి భంగం కలగకుండా చూడటం. ఇది నా ముందున్న తక్షణ కర్తవ్యం.

అనేక మంది మహనీయుల ప్రతిష్ఠను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్న దాఖలాలు చరిత్రలో అనేకం ఉన్నాయి.

మరో విషయం...సాధారణ జనం, నిరంతరం దర్బారు, దర్గాలను సందర్శించే భక్తజనం నాలో బాబా గారిని చూస్తున్నారు. బాబాగారిని నానుంచి ఆశిస్తున్నారు.

మన్నించాలి. ఖాజా బాబా... బాబాగారు లేని లోటును భర్తీ చేయటానికి ఎటువంటి కార్యక్రమాలు చేపట్టారు?

బాబా గారు లేని లోటును, వెల్తిని భర్తీ చేయటం మానవ సాధ్యమైన పని కాదు. ఆధ్యాత్మిక వారసత్వం అనేది తక్షణం బదిలీ అయే అంశం కాదు.బాబాగారు వదలి వెళ్లిన పీఠం మీద కూర్చున్నంతనే బాబాగారుగా మారిపోవడం గానీ, కేవలం బాబాగారి వేషధారణతో బాబాగారుగా మారిపోవడం గానీ కుదరదు. అది కేవలం ఆత్మశుద్ధితో ఒక జీవితకాలం జరిపే తపస్సు వల్ల మాత్రమే సాధ్యం. సూఫీ తత్వం అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. బాబా గారికి అల్లామా ఇక్బాల్ గారంటే ఎనలేని అభిమానం. వారి మాటలను బాబా గారు పదేపదే ఉటంకించేవారు.

బాసే ఖిజ్ర్ మే హజారో రహెజన్ భీ మిల్తే హయ్.... మార్గదర్శకుల వేషంలో దారి దోపిడీకి పాల్పడేవాళ్ళు వుంటారు జాగ్రత్త అని హెచ్చరించేవారు. బాబాగారు పదేపదే చెప్పారు - ఆత్మశుద్ధి ముఖ్యం అని. బాబాగారు కేవలం వేషధారణ వల్ల బాబాగారు కాలేదు. అవిశ్రాంతంగా జరిపిన అధ్యయనం వల్ల అయారు. అహోరాత్రాలు నిద్రాహారాలు లేకుండా ఒక జీవిత కాలం చేసిన తపస్సు ఫలించి సూఫీ సద్గురువుగా మారారు. నేను వారి సంతానమే కావచ్చు, ఆ మేరకు నాకు కొన్ని ప్రత్యేక సౌలభ్యాలు వుండవచ్చు. అయినప్పటికీ ఎటువంటి కృషీ, శ్రమా, తపస్సూ లేనిదే ఆధ్యాత్మికంగా వారి దరిదాపులకు కూడా చేరుకోలేననే జ్ఞానం నాకు వుండాలి. బాబాగారి సేవలో నాకు అందిన భిక్ష ఇది.

ఖాజా బాబా... పీఠాధిపతిగా మీ భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక ఏమిటి?

మీరు పెద్ద పెద్ద ప్రశ్నలు అడుగుతున్నారు. ప్రస్తుతం నా భుజస్కంధాల మీద ప్రధానమైన కొన్ని బాధ్యతలు ఉన్నాయి. అందులో మొదటిది... బాబాగారి అభీష్టం మేరకు వారి భక్తులందరినీ తిరిగి ఏకం చేయటం. రెండవది... భక్తుల అభీష్టం మేరకు బాబాగారి శాశ్వత విశ్రాంతి మందిరాన్ని నిర్మించటం. మూడవది... బాబాగారు భక్తిప్రపత్తులతో ప్రారంభించిన ప్రతి కార్యక్రమాన్నీ మరింత నిర్మాణాత్మకంగా ముందుకు తీసుకువెళ్ళటం. అంతిమంగా దర్బారు, దర్గాల వ్యవహారాలను వ్యవస్థీకరించటం.

బాబాగారు ప్రత్యేకంగా మీకు అప్పజెప్పిన గురుతరమైన బాధ్యతలు ఏమైనా వుంటే చెప్పండి?

అన్నీ నేను చెప్పలేను. చెప్పకూడదు. అయితే బాబాగారు నాకు చెప్పకపోయినప్పటికీ వారి మనసులోని అనేక ముఖ్యమైన విషయాలు నాకు తెలుసు. బాబాగారు ఎక్కడికి వెళ్ళినా నేను వారితోపాటు ఉన్నాను. వారి ప్రసంగాలను అనువదించాను. భారత సేవకరత్న అవార్డు తీసుకునేందుకు ఢిల్లీ వెళ్ళాం. ఢిల్లీ మీడియా బాబాగారిని కలిసింది.

భారత దేశం ఎదుర్కొంటున్న సమస్యలన్నింటికీ సూఫీ తత్వం ఒక్కటే పరిష్కార మార్గం అని చెప్పారు బాబా. మీడియా ఆశ్చర్యం ప్రకటించింది. బాబా ఎంతో ఓపికగా విషయాలను వివరించి చెప్పారు. ఈ దిశగా ఏదైనా కార్యక్రమం చెప్పమని పత్రికా ప్రతినిధులు అడిగారు. దేశవ్యాప్తంగా వున్న సూఫీ పుణ్యక్షేత్రాలను కలుపుతూ ఒక సూఫీ కారిడార్ ను రూపు దిద్దమని బాబా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అప్పుడు మీడియా ముఖ్యులకు ఒక సందేహం వచ్చింది. సూఫీ కారిడార్ కేవలం ముస్లింలకు సంబంధించిన అంశం కదా అని అనుమానం వ్యక్తం చేశారు.

సూఫీ తత్వం అంటే ప్రేమ తత్వం. అది కుల మతాలకు అతీతం అన్నారు బాబా.

అందరూ అవాక్కయ్యారు.

బాబా అలుపెరుగని అన్నదాత మాత్రమే కాదు ప్రపంచ మానవాళి కోసం పరితపించే శాంతిదూత అని కొనియాడారు.

బాబాగారి చరిత్రాత్మకమైన ఈ ప్రథమ ఉరుసు సందర్భంగా మీ సందేశం...

బాబావారి భక్తులందరికీ పేరు పేరునా ప్రణామాలు...

బాబాగారు పదేపదే ఒక విషయం చెప్పేవారు.

సత్యం - అసత్యం.

వీటిని అర్థం చేసుకోవటం చాలా ముఖ్యం అనేవారు.

సత్యం - అసత్యం.

హఖ్ ఔర్ బాతిల్...

హజరత్ ఇమామె హుస్సేన్ వారిని సత్యానికీ - యజీద్ ని అసత్యానికి ప్రకటించేవారు.

కనిపించేది మాత్రమే సత్యం కాదు.

ఎందుకంటే, అది పూర్తిగా నీకు కనిపించదు.

కనిపించే భాగంతో పాటు కనిపించని భాగం కూడా ఒకటి ఉంటుంది.

అది అర్థం అయితేనే ఆ కనిపించేది నీకు అర్థం అవుతుంది.

బాతినీ ఔర్ జాహిరీ...

అలాగే జీవితం - మృత్యువు...

చావు - పుటకల మర్మం...

హయాత్ ఔర్ మౌత్ ...

విషాదం - ఆనందం ...

గమ్ ఔర్ ముసర్రత్ కా ముఖామ్...

అపరిష్కృతంగా పడివున్న ఇటువంటి సమస్యలు అనేకం ఉన్నాయి.

ప్రపంచంలో కొమ్ములు తిరిగిన తత్వవేత్తలు, ఫిలాసఫర్లు ఎందరో వచ్చారు.. ఎన్నెన్నో పరిశోధనలు చేశారు. చర్చలు, వాదోపవాదాలు చేశారు. తలలు బద్దలు కొట్టుకున్నారు.

ఇంతకీ ఏం సాధించలేకపోయారు.

పరిష్కారం తెలుసుకోలేక పోయారు.

గరజ్ కె అయిసే హజారో మసాయిల్ హయ్

జిన్ కో ఆజ్ తక్ కొయీ ఫల్సఫీ యానే కొయీ ఫిలాసఫర్ హల్ నహీ కర్ సకా...

మగర్...

సూఫియాయె కరామ్ కీ బాబా ఖాదర్ వలీ జైసే బుజుర్గో కీ తవజ్జో కా ఎక్ హల్కా అసర్ భీ హఖీఖత్ సే దో చార్ కర్ దేతా హయ్..

కానీ, బాబా ఖాదర్ వలీ వంటి సూఫీ మహనీయుల ఒక కృపాదృష్టి మన జ్ఞాన నేత్రాలను మిరుమిట్లు గొలిపేలా చేస్తుంది.

లైకిన్ ఇస్ హఖీఖత్ కా దారో మదార్ సిర్ఫ్ దిల్ హెూతా హయ్...

దీని కేంద్రబిందువు ఏమిటి?

మనసు

ఇస్ తవజ్జో సే ఖౌమో కే ఉరూజో జవాల్ ( ఉత్థాన పతనాలు లేదా అభివృద్ధి పతనాలు) కే రాజ్ ...

మహనీయుల ఈ అతి సూక్ష్మమైన కృపా కటాక్ష వీక్షణంలోనే మహా మహా జాతులు, సమూహాలు, వంశాల ఉత్థాన పతనాలు లేదా అభివృద్ధి పతనాల రహస్యం దాగివుంది.

షహరో ఔర్ ముల్కో కీ ఫరోగ్ వొ జవాల్ ( ఉత్థాన పతనాలు లేదా అభివృద్ధి పతనాలు)కే భేద్ ఔర్ పస్తీ కే అజబాబ్ యానే సబబ్ సమఝ్ మే ఆజాతే హయ్...

మహా నగరాలు, రాష్ట్రాలు, దేశాలు ఎందుకు అనూహ్యమైన పురోగతిని సాధించాయి, ఎందుచేత సర్వ నాశనం అయిపోయాయి అనే అంశం అవగతం అవుతుంది.

ఇసీ తవజ్జో సే అన్ వొ వాహద్ మే తమామ్ సవాలో కా యే బునియాదీ సవాల్ భీ వాజీ ఔర్ రోషన్ హెూజాతా హయ్ కె మై క్యా హూ...

క్యో పైదా హువా హూ ...

ముఝె క్యా కర్నా హయ్...

ఔర్ ఇస్ సబ్ కా అంజామ్ క్యా హయ్...

ఈ కృపాదృష్టి కారణంగానే మరు క్షణంలోనే

ఈ సమస్యలన్నింటికీ మూల కారణం కూడా మనకు బోధ పడుతుంది.

నేను ఎవరిని?

నేను ఎందుకు పుట్టాను? ఎందుకు జన్మ ఎత్తాను? నేను ఏం చేయాలి? నా కర్తవ్యం ఏమిటి? వీటి అంతిమ ఫలితం ఏమిటి? పరిష్కారం ఏమిటి? అన్నీ మనకు అవగతం అవుతాయి.

అక్సర్ బుజుర్గానె దీన్ కీ సవానే హయాత్ లిఖీ గయీ హయ్... ఉన్ మే కరామతే... ఉన్కే ఇర్షాదాత్ ఔర్ రోజెమర్రా కె వాఖియాత్ పేష్ కియే గయే హయ్...

దాదాపుగా మహనీయుల జీవిత చరిత్రలన్నీ పుస్తకాల రూపంలో అందుబాటులో ఉన్నాయి. వారి మహత్యాలు, వారి ఉద్బోధనలు, వారి దినచర్యలను వర్ణించి మరీ రాశారు.

మగర్ ఆజ్ తక్ కొయీ యే న లిఖ్ సకా కె

గారె హిరా మె క్యా హెూతా థా... ఔర్ జబ్ నబీ కరీం సల్లల్లాహు అలయ్ హి వసల్లం

రబ్బె జదనీ వ ఫహిమా కి దుఆ ఫర్మాతే థె అప్ కే పుర్ నూర్ అఖో సే ఆసూ క్యోం బహనే లగ్తే థె!!!

అయితే, హిరా పర్వత గుహలో ఏమి జరిగేది... మహా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలయ్ హి వసల్లం రబ్బె జదనీ వ ఫహిమా దుఆ ఆచరిస్తున్నపుడు దివ్య తేజస్సుతో వెలిగే వారి పవిత్ర నేత్రాలు ఎందుకు ధారాపాతంగా వర్షించేవి అనేది ఎవరూ రాయలేక పోయారు?

ఇటువంటి నిగూఢమైన సత్యాలు మహా మహా రచయితలకు కూడా అంతు పట్టవు.

జాహిరీ కరిష్మా వొ కరామాత్ కో తో యే జాహిర్ కీ ఆంఖ్ భీ దేఖ్ లేతీ హయ్... ఔర్ హుస్నొ అఖలాఖ్ వొ ఖులూస్ కా అసర్ భీ దిలో పర్ హెూతా హయ్...

లైకిన్ ఇన్ బుజుర్గో కె దిల్ కా వొ క్యా రాజ్ హయ్ జిస్ కీ వజహ్ సే ఉన్ కా జుహూర్ హెూతా హయ్...

బాతినీ దునియా మే క్యా కుఛ్ హెూతా హయ్... ఔర్ ఉన్కే దిలో పర్ క్యా కుఛ్ గుజర్తీ హయ్...

ఇస్ భేద్ కో కౌన్ బతాయే!!!

మహత్యాలు, విచిత్రాలను సాధారణ నేత్రాలు సయితం దర్శించగలవు. సదాచార సద్గుణాల ప్రభావం మనిషి మనసు మీద వుంటుంది... అది సరే... తన మనసునీ, ఆత్మనీ ఏ రూపంలో పరిశుద్ధం చేసుకోవటం ద్వారా బాబా ఖాదర్ అవులియా ఆధ్యాత్మిక రంగంలో సమున్నతమైన శిఖరాలను అధిరోహించ గలిగారు? విజయనగరం పర్వత శిఖరం మీద చిమ్మ చీకట్ల మధ్య, భయంకరమైన విష సర్పాల మధ్య, పెను తుఫానుల మధ్య నిశ్చల స్థితిలో ఆయన ఎలా ఉండగలిగారు? ఆయనకు అందిన సందేశం ఏమిటి?

ఈ మర్మం అందరికీ తెలియటం అసాధ్యం...

కేవలం వారి శిష్య ప్రశిష్యులయిన సాధువులకు మాత్రమే ఇది సాధ్యం...

అటువంటి పవిత్ర సూఫీ సాధువులలో అగ్రగామి సూఫీ హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా ...

వారి దివ్య అనుభవాలను ప్రపంచానికి చాటి చెప్పటమే మావంటి వారి విద్యుక్త ధర్మం.

బాబా ఖాదర్ అవులియా వారి భౌతిక జీవితపు ఆఖరి అధ్యాయంలోని అభౌతికమైన - నిగూఢమైన దివ్య కాంతులను దర్శించి తరించిన దివ్యమూర్తి

సూఫీ హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ.

# అగ్నిప్రమాదంతో సర్వస్వము కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే జోగారావు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మండలంలో గల సంగంవలస గ్రామంలో నివాసం ఉంటున్నటువంటి బంగారు జీవరత్నం కుటుంభానికి చెందిన ఇంటిలో ఇటీవల ప్రమాదవాత్తూ సభవించిన అగ్ని ప్రమాదంతో సమస్తము కోల్పోయిన కట్టుబట్టలతో మిగిలి రోడ్డున పడ్డ విశయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు శనివారం స్థానిక ప్రజా ప్రతినిదులు, నాయకులు, అధికారులతో కలిసి గ్రామానికి స్వయానా వెళ్లి ప్రమాదానికి గురి అయిన ఇల్లును పరిల్సీలించడంతో పాటు బాధిత కుటుంబాన్ని పరామర్శించి జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. పరిస్థితిని చూసి చలించిన ఎమ్మెల్యే అక్కడికి అక్కడే తన సొంత డబ్బులు 10 వేళ రూపాయలు ఆర్థిక సహాయంతో పాటుగా 50 కేజీల బియ్యం బాధిత కుటుంబానికి అందజేయడం జరిగినది. అదేవిధంగా ఆ కుతుభానికి ప్రభుత్వ పరంగా పరిహారం ఇప్పించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో పాటు కొత్త ఇల్లు మంజూరు విషయమై హౌసింగ్ అధికారులతో మాటలాడి ఇల్లు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకోవడం జరిగినది. అలానే ఆ కుటుంభానికి తమ ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుంది అని బరోసా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, స్థానిక సర్పంచ్ బడే శ్రీరంజన్, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు గంట రామకృష్ణ, బలగ నాగేశ్వరరావు, ఆత్మ చైర్మన్ వై తిరుపతిరావు, సోషల్ మీడియా కో కన్వీనర్ శిల్ల వెంకటరమణ, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వస్త్రాలు - సరసమైన ధరలు



విజయనగరం: వస్త్రాల లో చేనేత కు ఉండే ప్రధాన్యతే వేరు. ధరించేవారికి సౌకర్యం, చూసే వారి కళ్ళకు హుందాతనం చేనేతకే స్వంతం. పట్టు వస్త్రాలను కూడా నేతన్నలు మగ్గాల పై వారి నైపుణ్యం చూపుతూ లేటెస్ట్ వెరైటీ లను తయారు చేస్తున్నారు. అనేక వెరైటీ లు ఒకే చోట రాసి పోసినట్లుగా అందుబాటులో ఉంటూ మగువల మనసులను దోచేస్తున్నాయి. మహిళలు పెద్ద ఎత్తున క్యూ కడుతున్నారు.

స్థానిక మెసోనిక్ టెంపుల్ నందు ఏర్పాటు చేసిన రాష్ట్ర చేనేత ప్రదర్శనకు మంచి స్పందన లభిస్తోంది.

రాష్ట్రం నలు మూలల నుండి చేనేత కళాకారు లచే మగ్గాల పై తయారు చేసిన చేనేత వస్త్రాలు మహిళల మనసులను దోచుకుంటున్నాయి.

ఈ ప్రదర్శనలో 60 స్టాల్స్ లో చెందేరి, ధర్మవరం, వెంకట గిరి, మంగళగిరి, చీరాల, మచిలీపట్నం , కడప, నారాయణ్ పేట, ఉప్పడ, పోచంపల్లి సిద్దిపేట కాటన్, పెద్దాపురం, కుప్పడం, వరంగల్ డర్రీస్, పొందూరు ఖాదీ, పార్వతీపురం, కాటన్ చీరలు, డ్రెస్ మెటీరియల్ , అందుబాటులో ఉన్నాయి . ముఖ్య0గా మహిళా ఉద్యోగుల కోసం లైట్ వెయిట్ చీరలు పట్టు , కాటన్ వెరైటీ లు మార్కెట్ ధరల కన్నా తక్కువ ధరలకే లభిస్తున్నాయి. చీరలు, డ్రెస్ మెటీరియల్స్ తో పాట జైపూర్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ , మధ్య ప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చిన బెడ్ షీట్స్ , డోర్ మాట్స్ , ఫ్లోర్ మాట్స్ తదితర గృహ అలంకార సామాగ్రి కూడా చక్కటి డిసైన్లతో సరసమైన ధరలకే అందుబాటులో ఉన్నాయి. వివాహాది శుభ కార్యాలకు అవసరమగు జరీ చీరలు, సాదా చీరలు, చెందేరి తదితర లేటెస్ట్ వెరైటీలు ప్రదర్శనలో లభ్యంగ ఉన్నాయి.

శనివారం జిల్లా కలెక్టర్ సూర్య కుమారి స్టాల్స్ ను సందర్శించారు. అధికారులలంతా కుటుంబాలతో కలసి సందర్శించాలని కోరారు. తద్వారా చేనేత కార్మికులకు చేయూత నిచ్చినట్లవుతుందని తెలిపారు.

సెలవు రోజుల్లో కూడా ప్రదర్శన:: జిల్లా చేనేత జౌళి అధికారి మురళీ కృష్ణ ఈ నెల 17 వ తదీ వరకు సెలవు రోజుల్లో కూడా ప్రదర్శన ఉంటుంది. సుమారు 60 లక్షల వరకు విక్రయాలు జరగవచ్చని అంచనా వేస్తున్నాం. మన్నిక గల వస్త్రాలు , మగ్గం ధరలకే విక్రయించడం జరుగుతోంది. అన్ని వయసుల వారికీ, అన్ని రకాల వస్త్రాలు అందుబాటులో ఉన్నాయి. అంధ్ర ప్రదేశ్ నుండే కాకుండా పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, చత్తీస్ఘడ్ నుండి కూడా ప్రత్యేక డిసైన్ చీరలు, బెడ్ షీట్స్ అందుబాటులో ఉన్నాయి. ఒకే చోట అనేక వెరైటీలు లభించడం తో మంచి స్పందన వస్తోంది.

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణ గ్రంథము)



పదమూడవరోజు పారాయణము

సప్తవింశాధ్యాయము

విష్ణోవాచః 'దూర్వాసా! బ్రాహ్మణుడవైన నీ పట్ల అపచారం జరిగిందన్న తపనతో ఆ అంబరీషుడు విచారగ్రస్తుడై, ప్రాయోపవిష్టునిలాగా బ్రాహ్మణ పరివేష్టితుడై వున్నాడు. నా సుదర్శన చక్రం తన కారణంగానే నిన్ను తరుముతోందని దుఃఖిస్తున్నాడు. రాజయినందుకుగాను గో, బ్రాహ్మణ రక్షణ తన ప్రథమ కర్తవ్యమై వుండగా, విప్రుడవైన నీకు విపత్తు కలిగించినందుకు ఎంతగానో బాధపడుతున్నాడు. రాజు దండనీతితోనే ధర్మ పరిపాలనమును చేయాలి. కాని, బ్రాహ్మణుని మాత్రం దండించగూడదు.

**శ్లో ॥ బ్రాహ్మణో బ్రాహ్మణై రేవ నిగ్రాహ్యో వేదవాదిభిః**
**సత్య ధర్మాది నిరతైః లోభ దంభ వివర్జితైః ॥**

దోషియైన బ్రాహ్మణుని వేదవిదులు, సత్యధర్మనిరతులు, లోభదంభ శూన్యులూ అయిన బ్రాహ్మణులు మాత్రమే దండించాలి. బ్రాహ్మణుడు పాపమును చేసి, ప్రాయశ్చిత్తమును చేసుకోనప్పుడు - ధనహరణము లేదా వస్త్రహరణము, స్థానభ్రష్టత్వము మొదలైన విధులతో బ్రాహ్మణులు మాత్రమే శిక్షించాలి తప్ప, రాజు శిక్షించగూడదు. తాను స్వయంగా బ్రాహ్మణుని చంపినా, తన నిమిత్తంగా బ్రాహ్మణుడు చంపబడినా, ఇతరులచే తాను చంపించినా కూడా బ్రహ్మ హత్యాపాతకం కలుగుతుందని ధర్మశాస్త్రాలు ఘోషిస్తున్నాయి. అందుచేత మహాభక్తుడైన ఆ అంబరీషుడు -

బ్రాహ్మణుడవైన నీకు తన వల్లనే ప్రాణాపాయకరమైన సుదర్శన వేధ కలిగినందుకు ఖిన్నుడై వున్నాడు. కాబట్టి నువ్వు తక్షణమే అంబరీషుని దగ్గరకు వెళ్లు. తద్వారా మీ ఇద్దరికి కూడా శుభం జరుగుతుంది' అని విష్ణువు చెప్పగానే, దూర్వాసుడు అంబరీషుని ఎదుట ప్రత్యక్షమయ్యాడు. మరుక్షణమే సుదర్శనం కూడా అక్కడ అవిష్కరించబడింది. భయగ్రస్తుడైన దూర్వాసునిని, అతని మీదికి రానున్న సుదర్శనాన్నీ చూడగానే,

అంబరీషుడు - ఆ చక్రానికి ఎదురెళ్లి - 'ఓ సుదర్శన చక్రమా! నన్ను మన్నించు. భయభ్రాంతుడైన వానిని, అందునా బ్రాహ్మణుని ఇలా క్రూరంగా హింసించడం న్యాయం గాదు' అంటూనే ధనుర్ధారియై, ఇంకా ఇలా చెప్పసాగాడు.

**సప్తవింశోధ్యాయ స్సమాప్తః (ఇరువది ఏడు అధ్యాయము)**

**అష్టవింశాధ్యాయము**

'ఆగు! ఓ విష్ణు చక్రమా, ఈ బ్రాహ్మణ వధ నీకు తగదు. చంపడమే ప్రధానమనుకుంటే నన్ను చంపు. ఈ దూర్వాసుని వదలని పక్షంలో నీతో యుద్ధానికైనా సరే నేను సిద్ధముగానే వున్నాను. రాజులకి యుద్ధమే ధర్మముగాని, యాచన చేయడం ధర్మము కాదు. విష్ణ్వాయుధానివైన నీవు నాకు దైవస్వరూపానివే. గనుక నిన్ను

ప్రార్థించడంలో తప్పులేదు. అయినప్పటికీ కూడా ఈ బ్రాహ్మణ రక్షణార్థం నేను నిన్ను ఎదిరించక తప్పదు. నిన్ను జయించగలిగినదంటూ ఈ ప్రపంచంలో ఏదీ లేదని నాకు తెలియును. అయినా, నా బలపరాక్రమాలను కూడా ఒక్కసారి రుచి చూడు. మరి కొన్నాళ్లపాటు ఆ శ్రీహరి హస్తాలలో బ్రతికి వుండదలచుకుంటే శరణాగతుడైన దూర్వాసుని వదిలి పెట్టి వెళ్లిపో. లేదంటే నిన్ను ఖచ్చితంగా నేల కూలుస్తాను. అని క్షాత్రధర్మపాలనకై, తనకీ దూర్వాసునికీ మధ్య ధనుర్ధారియై నిలబడిన అంబరీషుణ్ని ఆప్యాయంగా చూసి, అతని ధర్మనిర్వహణని మరింత పరీక్షించడం కోసం సుదర్శన చక్రం ఇలా పలుకసాగింది.

'అంబరీషా! నాతో యుద్ధమంటే సంబరమనుకుంటున్నావా? మహాబల మదమత్తులైన మధుకైటభుల్నీ - దేవతలందరికీ అజేయులైన మరెందరో రాక్షసుల్నీ అవలీలగా నాశనం చేశాను నేను. ఎవరికి కోపం వస్తే ఆ ముఖాన్ని తేరి చూడడానికైనా, సమస్త ప్రపంచమూ కంపించిపోతుందో అటువంటి బ్రహ్మరుద్ర తేజోమూర్తియైన ఈ దూర్వాసుడిప్పుడిలా దిక్కులేక దీనుడై అవస్థ పడుతున్నాడంటే - అది నా ప్రతాపమేనని మర్చిపోకు. ఉభయ తేజస్సంపన్నుడై దూర్వాసుడే నాకు భయపడుతూండగా, కేవలము క్షత్రియాహంకార కారకమైన ఏకైక శివ తేజోమూర్తివి నువ్వు. నువ్వు నన్నేం చెయ్యగలవు? క్షేమం కోరుకునే వాడు బలవంతుడితో సంధి చేసుకోవాలేగాని, ఇలా యుద్ధానికి దిగి నాశనం కాకూడదు. విష్ణుభక్తుడివి కాబట్టి ఇంతవరకూ నిన్ను సహించాను. లేనిపోని బీరాలకు పోయి, వృథాగా ప్రాణాలను పోగొట్టుకోకు.' ఈ మాటలతో అంబరీషుడి కళ్లు ఎరు పెక్కాయి.

'ఏమిటి సుదర్శనా? ఎక్కువగా మాట్లాడుతున్నావు. నా దైవమైన హరి ఆయుధానివని ఇంతవరకు ఊరుకున్నానుగాని, లేకుంటే నా బాణాలతో నిన్నెప్పుడో నూరు ముక్కలు చేసి వుండే వాణ్ని. దేవ బ్రాహ్మణులైనా, స్త్రీలూ - శిశువుల మీదా, ఆవుల మీదా నేను బాణప్రయోగం చెయ్యను. నువ్వు దేవతవైన కారణంగా నీవింకా నా క్రూర నారాచఘూతాల రుచి తెలియపరచలేదు. నీకు నిజంగానే పౌరుష - ప్రతాపాలుంటే నీ దివ్యత్వాన్ని దిగవిడిచి (క్షాత్ర) ధర్మయుతంగా పురుషరూపుడివై యుద్ధము చెయ్యి' అంటూ - ఆ సుదర్శనము యొక్క పాదాల పైకి ఏకకాలంలో ఇరవై బాణాలను వేశాడు అంబరీషుడు.

అతని పౌరుషానికీ, ధర్మరక్షణా దీక్షలో దైవానికైనా జంకని క్షాత్రానికి సంతోషించిన సుదర్శన చక్రం సరూపితమై దరహాసమును చేస్తూ - 'రాజా! శ్రీహరి నీ సంరక్షణ నిమిత్తమే నన్ను నియంత్రించాడు గాని నీతో కయ్యానికి కాదు. పరీక్షించేందుకలా ప్రసంగించానే గాని, విష్ణుభక్తులతో నేనెప్పుడూ విరోధపడను. నీ కోరిక ప్రకారమే శరణాగ్నితుడైన దుర్వాసుణ్ని వదిలివేస్తున్నా'నని చెప్పి, అంబరీషుని ఆలింగనం చేసుకున్నాడు. అంతటితో అంబరీషుడు ఆనందితుడై - 'సుదర్శనా! నీతో యుద్ధానికి దిగినందుకు నన్ను క్షమించు. భక్తులను పాలించడంలోనూ, రాక్షసులను సంహరించడంలోనూ, విష్ణుతుల్య ప్రకాశమానమూ ప్రాణప్రయాణ కష్టహరణ శీలము అయిన నీ ఉత్కృష్టతకివే నా నమస్కారాలు' అంటూ సాష్టాంగ నమస్కారం చేశాడు. సంతసించిన సుదర్శనుడు, అంబరీషుని లేవనెత్తి అభినందించి, దీవించి, అదృశ్యుడయ్యాడు. కలియుగ కార్తీకములో ఈ అధ్యాయాన్ని ఒక్కసారైనా చదివినా, విన్నా - అనేక భోగాలను అనుభవించి - అంత్యాన ఉత్తమగతులను పొందుతారు.

**(ఇరువది ఏడు - ఇరువది ఎనిమిది అధ్యాయములు)**

**పదమూడవ (త్రయోదశి దిన) రోజు పారాయణము సమాప్తము**

**పదునాలుగవ రోజు పారాయణము**

**ఏకోన త్రింశాధ్యాయము**

అనంతరము అంబరీషుడు దూర్వాసునికి నమస్కరించి - 'మహామునీ! నేను బహు పాపాత్ముడను. ఆకలితో వుండి అన్నానికైనా ఇంటికి వచ్చిన నిన్ను - అలసటపాలు చేసిన మందభాగ్యుడను. అయినా నాయందు దయతో మరల నా ఇంటికి అతిధిగా వచ్చితివి. దయచేసి నా ఇంట విందారగించి, నా సర్వదోషాలను ఉపశమింప చెయ్యి అని ప్రార్థించాడు. దూర్వాసుడు అంబరీషుడిని తన బాహువులతో లేవనెత్తి 'రాజా! ప్రాణదాతను తండ్రి అంటారు. ఇప్పుడు నువ్వు నా ప్రాణాలను కాపాడటం వలన నాకు పితృస్థానీయుడవయ్యావు. నిజానికి నేనే నీకు నమస్కరించాలి.

కాని బ్రాహ్మణుడనూ, తాపసినీ, నీ కన్నా వయోవృద్ధుడినీ అయిన కారణంగా నా నమస్కారం నీకు కీడు కలిగిస్తుందేగాని మేలు చేయదు. అందువల్ల నీకు నమస్కరించబడం లేదని ఏమీ అనుకోవద్దు. నేను నిన్ను కష్ట పెట్టాను. అయినా నువ్వు నాకు ప్రాణభిక్షను పెట్టావు. నీ వంటి ధర్మాత్మునితో కలిసి భోజనమును చేయడం మహద్భాగ్యం'' అని చెప్పి, అతని అతిధ్యాన్ని స్వీకరించి, విష్ణుభక్తుల మహాత్మ్య ప్రకటానార్థం, పరీక్షకునిగా వచ్చిన దూర్వాసుడు ఆ సత్కార్యం పూర్తి కావడంతో తన ఆశ్రమానికి తరలి వెళ్లిపోయాడు. కాబట్టి, కార్తీక శుద్ధ ఏకాదశినాడు ఉపవాస జాగరణలు చేసి - ద్వాదశినాడు దానాదులను (క్షీరాబ్ధి ద్వాదశీ వ్రతం) నిర్వర్తించి, బ్రాహ్మణ సమేతుడై, ద్వాదశి ఘడియలు దాటకుండా పారణం చేయడం వల్ల అన్ని పాపాలూ అంతరించి పోతాయి. ఈ పుణ్యగాథను చదివినా, చదివించినా, రాసినా, వినినా కూడా ఇహంలో సర్వసౌఖ్యాలనూ పొంది, పరంలో ఉత్తమ పదాన్ని పొందుతారు.

**ఏకోన త్రింశోధ్యాయ స్సమాప్తః (ఇరువది తొమ్మిదవ అధ్యాయము)**

**త్రింశాధ్యాయము**

పూర్వోక విధంగా సూతుడు వినిపించిన కార్తీక మహాత్మ్యాన్ని విని, శౌనకాది ఋషులు - 'మహాభాగా! కలియుగ కల్మషగతులు, రాగాదిపాళయుక్త సంసారగ్రస్తులూ అయిన సామాన్యులకి సునాయాసంగా లభించే పుణ్యమేది? అన్ని ధర్మాల్లోనూ అధికమైనదేది? దేవతలందరిలోకీ దేవాదిదేవుడెవరు? దేని వల్ల మోక్షం కలుగుతుంది? మోహము దేనివలన నశిస్తుంది? జరామృత్యు పీడితులు, జడమతులు మందులూఅయిన ఈ కలికాలపు ప్రజలు తేలిగ్గా తెములుకు పోయే తెరువేమిటీ, అని అడిగారు. అందుమీదట సూతుడిలా చెప్పసాగాడు -

'మంచి ప్రశ్నలను వేశారు. ఇలాంటి మంచి విషయాల గురించి ప్రసంగించు కోవడం వలన వివిధ తీర్థ క్షేత్రాటనా స్నానాల వల్లా - వివిధ యజ్ఞ యాగాది నిర్వహణల వల్ల కలిగేటంతటి పుణ్యం లభిస్తుంది. ఇంతవరకూ నేను మీకు చెప్పిన కార్తీక ఫలమే వేదోక్తమైనది. విష్ణ్వానందకారకమైన కార్తీక వ్రతమే ఉత్తమధర్మము. సర్వశాస్త్రాలనీ వివరించి చెప్పేందుకు నేను సమర్థుడినీ గాను - సమయమూ చాలదు. గనుక - అన్ని శాస్త్రాలలోనూ వున్న - సారాంశాన్ని చెబుతాను వినండి. విష్ణుభక్తి కన్న తరుణోపాయం లేదు. విష్ణుగాథలను వినేవాళ్లు విగతపాపులై, నరకదూరులై వుంటారు - హరి ప్రీత్యర్థులుగా స్నాన, దాన, జప, పూజా, దీపారాధనాదులను చేసే వాళ్ల పాపాలన్నీ వాటికవే పటాపంచలై పోతాయి. సూర్యుడు తులారాశి యందుండే నెల రోజులు కూడా విడవకుండా కార్తీక వ్రతమాచరించే వాళ్లు జీవన్ముక్తులవుతారు. కార్తీక వ్రతమును చేయని వాళ్లు - కుల, మత, వయో, లింగభేద రహితంగా - 'అంధతామిస్రము' అనే నరకాన్ని పొందుతారు.

కార్తీకంలో కావేరీ నదీ స్నానం చేసిన వాళ్లు దేవతలచే కీర్తించబడుదురు. విష్ణులోకాన్ని చేరుదురు.

కార్తీక స్నానమును చేసి, విష్ణ్వర్చన చేసిన వాడు వైకుంఠాన్ని పొందుతాడు. ఈ వ్రతాచరణ చేయని వాళ్లు వెయ్యిసార్లు ఛండాలపు జన్మల పాలవుతారు. సర్వశ్రేష్ఠము, హరిప్రీతిదాయకమూ, పుణ్యకరమూ అయిన ఈ వ్రతాచరణము దుష్టులకు లభించదు. సూర్యుడు తులారాశిలో వుండగా, - కార్తీక, స్నాన, దాన, జప పూజాదులు చేసే వాళ్లు - సర్వదుః విముక్తులై - మోక్షమును పొందుతారు. దీపదానం, కంచుపాత్రదానం, దీపారాధానం ధన-ఫల-ధాన్య-గృహాది దానాలూ అమిత పుణ్యఫలదాలు.

కార్తీకం ముప్పయి రోజులూ కార్తీక మహాత్మ్యన్ని వినినా - పారాయణ చేసినా కూడా - సకలపాపాలూ నశించిపోతాయి. సంపత్తులు సంభవిస్తాయి. పుణ్యాత్ములౌతారు. ఇన్ని మాటలెందుకు? విష్ణుప్రియమైన కార్తీక వ్రతాచరణం వలన ఇహపర సుఖాలు రెండూ గూడా కలుగుతాయి.

**తింశాధ్యాయః సమాప్తః (ముప్పదియవ అధ్యాయము)**

**పదునాలుగవ (చతుర్దశ దిన) రోజు పారాయణము సమాప్తము**

**పదునైదవరోజు పారాయణము**

ఆ మరునాడు కార్తీక పౌర్ణమి కావడం వలన, నైమిశారణ్యంలోని మునులందరూ సూతమహర్షి ఆధ్వర్యంలో వనభోజనాలను ఏర్పాటు చేసుకున్నారు. ధాత్రీ వృక్షసంయుతమైన చక్కటి ప్రదేశాన్ని చేరారు. ఉసిరి చెట్టు క్రింద కార్తీక

దామోదరునిగా ప్రఖ్యాతుడైన శ్రీహరి ప్రతిమని ఏర్పరచారు. ఉసిరికలతో హరిని పూజించారు. అనంతరం 'గోవింద' నామస్మరణతో -వనభోజన సమారాధన నిర్వర్తించారు. తదనంతర వీధులనన్నిటినీ నిర్వహించుకుని సాయంకాల సంధ్యావందనాలు పూర్తి చేసుకున్నవారై, తులసీ బృందావనాన్ని ఏర్పరచుకున్నారు. అక్కడ పునః విష్ణువును కార్తీక దామోదర నామునిగా ప్రతిష్ఠించారు. ప్రాణ ప్రతిష్ఠాదుల్ని చేశారు. 'ఓం శ్రీ తులసీధాత్రీ సమేత కార్తీక

దామోదరాయ నమః' అంటూ నమస్కరించి దీపారాధలను చేశారు.

ధ్యానావాహన ఆసన, అర్ఘ్య, పాద్య, ఆచమన, మధుపర్క, స్నాన, వస్త్ర, ఆభరణ, గంధ, పుష్పాక్షత, ధూపదీప నైవేద్యాదులు, పుష్పహారాలంకరణ, నమస్కారాలనే షోడశోపచారాలతోనూ పూజించారు. విష్ణువుకు ఎదురుగా చిలవలు పలవలు లేని మంచి కలపస్తంభాన్ని నాటి, దాని మీద శాలివ్రీ హి ధాన్య తిలాదుల నుంచి ఆ పైన ఆవునేతితో దీపాన్ని వెలిగించి శ్రీహరికి, అర్పించారు.

అనంతరం కార్తీక మాసాదిగా తాము చెప్పుకొనిన స్కాంద పురాణాంతర్గత విశేషాలను - సోమవార వ్రత కార్తీక పౌర్ణమి స్నానాది పుణ్యసంచయ కథా స్వరూపాలైన తత్త్వనిష్ఠోపాఖ్యానము, శత్రుజిచ్చరితము, వనభోజన మహిమ, దేవదత్తోపాఖ్యానము. అజామిళోపాఖ్యానము, మంథరోపాఖ్యానము, శ్రుత కీర్త్యుపాఖ్యానము, అంబరీషోపాఖ్యానము మొదలైన వానిని పునః పునః మననం చేసుకున్నారు. తదుపరిని - మునులందరూ కూడి, యజ్ఞ దర్శనార్థమూ, సూతుల వారిచే ప్రవచించబడే సంపూర్ణ కార్తీక మహాపురాణ శ్రవణార్థమూ నైమిశారణ్య సమాగతులైన సద్బ్రాహ్మణులకు - ఉసిరికలనూ, కార్తీక దీపాలనూ, దక్షిణ తాంబూలాదులతో సహా సమర్పించారు.

ఆ రాత్రి కాలాతిక్రమణాన్నీ కూడా లెక్క చేయకుండా హరినామ స్మరణలతో సంకీర్తనతోనూ, నృత్యగానద్యుపచార సమర్పణలతోనూ గడిపిన వారై - భక్తి పారవశ్యంతో తన్మయులై, జన్మసాఫల్య సంతృప్తులయ్యారు సౌతశౌనకాది ముని ప్రవరులు.

**పదునైదవ (పౌర్ణమి) రోజు పారాయణము సమాప్తము.**

# చలికాలంలో భోజనం చేశాక దీన్ని తింటే మంచిది



**బెల్లం..** ఇది మనదేశంలోని వివిధ ప్రాంతాల్లో సాధారణంగా ఉపయో గించే స్వీటెనర్. ఐరన్‌తో కూడిన ఇది జీర్ణ వ్యవస్థను మెరుగు పరుస్తుంది. శరీరాన్ని వెచ్చగా ఉంచేలా చూస్తుంది. మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. జీవక్రియను పెంచుతుంది. చలికా లంలో రోజూ భోజనం చేసిన తర్వాత కొద్దిగా బెల్లం తినడం మంచిది.

**డ్రై ఫ్రూట్స్ అండ్ నట్స్..** ఇవి కూడా శరీరానికి మేలు చేస్తాయి. డ్రైఫ్రూట్స్, నట్స్ ఫుడ్‌కి మంచి ప్రత్యామ్నాయం. తక్కువ మొత్తంలో తీసుకోవడంలో సమానమైన శక్తిని అందిస్తాయి. ఏ సీజన్‌లో అయినా తినేందుకు అనుకూలంగా ఉంటాయి. అయితే, చలికాలంలో తినడం చాలా మంచిది.

**అల్లం..** దగ్గు, జలుబుని దూరం చేసేందుకు అల్లం కూడా హెల్ప్ చేస్తుంది. అల్లం రక్త ప్రవాహాన్ని పెంచడం ద్వారా శరీరాన్ని వెచ్చగా ఉంచేందుకు ఓ అద్భుతమైన భాగం. గొంతు ఇన్ఫెక్షన్ నుండి తక్షణ ఉపశమనం కోసం దీనిని టీ, నీటిలో వేసి మరిగించి తాగొచ్చు.

**నెయ్యి..** నెయ్యి అనేది ప్రతి ఆహారం, పప్పులు, కూరగాయలు, చపాతీ, పాలు మొదలైన వాటితో ఉపయోగించే పదార్థం. ఈ భాగం మీ శరీర ఉష్ణోగ్రతను ఎక్కువగా ఉంచుతుంది. మీ శరీర ఇమ్యూనిటీని బలపరుస్తుంది. ఇది ఆహారాన్ని వండడానికి అలాగే దాంతో పాటు అలానే తీసుకోవచ్చు.

**హాట్ బేవరేజెస్..** హాట్ బేవరేజెస్ అంటే గృహిణులు, పనిచేసే వ్యక్తులు, కుటుంబంలోని రిటైర్డ్ సభ్యులందరూ ఇష్టపడతారు. ప్రతి ఒక్కరూ తమకు ఇష్టమైన డ్రింక్స్, అంటే టీ, కాఫీ, ఫ్లేవర్డ్ మిల్క్, సూప్, జ్యూస్‌లను రోజులో క్రమం తప్పకుండా తీసుకోవడానికి ఇష్టపడతారు. వీటిని తాగడం వల్ల కూడా మీరు వెచ్చగానే ఉంటారు.

**మాంసం..** మాంసం శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. శక్తిని కూడా ఇస్తుంది. ఇది ఐరన్కు, ప్రోటీన్‌కి గొప్ప మూలం. ఆరోగ్యానికి మంచిది. జీవక్రియను మెరుగుపరుస్తుంది. కూరలు, సూప్, ఫ్రై చేసి తీసుకోవచ్చు.

**వేడి సూప్స్...** ఎక్కువగా కూరగాయలు, పప్పులు, తృణధాన్యాలు, ఏదైనా సెమీ లిక్విడ్ కంపోజిషన్‌తో తయారు చేస్తారు. చలికాలంలో సూప్స్ వెచ్చదనాన్ని ఇస్తాయి. కొద్దిగా ఉప్పు, మిరియాలు, దాల్చిన చెక్క, ఇతర మసాలాలు వేయడం వల్ల శరీరాన్ని వేడిగా ఉంచడంతో పాటు శరీరాన్ని వేడిగా ఉంచడంలో కీ రోల్ పోషిస్తుంది.

**నువ్వులు..** హల్వా, లడ్డూ, పౌడర్ ఇలా ఏ రూపంలో అయినా వీటిని తీసుకోవచ్చు. వీటిని తీసుకోవడం వల్ల శరీరం వేడిగా ఉంటుంది. ఇనుము, కాల్షియంతో నిండి ఉన్న నువ్వులు, జలుబు నుంచి ఉపశమనంతో పాటు అనేక ప్రయోజనాలని అందిస్తాయి.

# ఈ అలవాట్లు చేసుకుంటే డయాబెటిస్ రమ్మన్నా రాదు




మధుమేహం.. ఈ మధ్యకాలంలో చాలా మందిని వేధిస్తున్న వ్యాధి. మారుతున్న జీవన శైలి, చెడు ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమలేకపోవడం సహా వివిధ కారణాల వల్ల డయాబెటిస్ ఈ మధ్యకాలంలో సర్వసాధారణంగా మారింది.

ఈ దీర్ఘకాలిక వ్యాధి పట్ల ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు ఆందోళన నెలకొంది. అయితే మధుమేహం వచ్చిన తర్వాత బాధపడేకంటే.. డయాబెటిస్ రాకుండా చూసుకోవడం ముఖ్యమైనది. రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటే ఆ స్థితిని ప్రీ-డయాబెటిస్ అంటారు.

టైప్-2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఉందా లేదా అనేదానికి ముఖ్యమైన సూచిక ప్రీ-డయాబెటిస్. టైప్-2 డయాబెటిస్‌లా కాకుండా ప్రీ-డయాబెటిస్ నయమవుతుంది. జీవనశైలిలో మార్పులు చేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం మరియు వ్యాయామం చేయడం ద్వారా మీరు మీ రక్తంలో చక్కెర స్థాయిలను సాధారణ స్థితికి తీసుకురావచ్చు.

**రివర్స్ ప్రీ-డయాబెటిస్‌కు జీవనశైలి మార్పులు:**

**1. క్రమం తప్పని వ్యాయామం:** ప్రతి ఒక్కరికీ వ్యాయామం తప్పనిసరి. జిమ్‌లో చేరకుండానే వ్యాయామం చేయవచ్చు. షికారు చేయడానికి వెళ్లడం, సైక్లింగ్ మొదలైనవి చాలా సులభంగా చేయవచ్చు. రోజూ 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం వల్ల శారీరకంగా ఆరోగ్యంగా ఉండవచ్చు. చెమట పట్టేలా శారీరక శ్రమ చేస్తే అది ఎంతో మంచిది. చురుకైన జీవనశైలిని నడిపించడం ద్వారా మీరు మీ మధుమేహాన్ని మెరుగ్గా నిర్వహించవచ్చు. ఇది మీ రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది. అదనంగా ఇది మీ గుండె జబ్బులను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఒత్తిడిని దరిచేరనివ్వదు. బరువు తగ్గడంలోనూ సహాయపడుతుంది.

**2. చక్కని ఆహారం :** ఆహారం మీ రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది కాబట్టి ఇది చాలా అవసరం. శరీరానికి అవసరమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి. లీన్ మాంసాలు, కొవ్వు లేని పాల ఉత్పత్తులను ఎంచుకోవాలి. తక్కువ కొవ్వు ఉండే ఆహారాన్ని తినాలి. చక్కెర కార్బోహైడ్రేట్ల నుండి ఉత్పత్తి చేయబడుతుందని గుర్తుంచుకోండి. కాబట్టి మీ వినియోగాన్ని పరిమితం చేయండి. భోజనం నుండి భోజనం వరకు అదే మొత్తాన్ని నిర్వహించడానికి ప్రయత్నించండి. మీ రక్తంలో చక్కెరను నియంత్రించడానికి మీకు ఇన్సులిన్ లేదా ఇతర మందులు అవసరమైతే, ఇది మరింత కీలకమైనది.

3. మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపుతుంది. ఒత్తిడి వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఆందోళన వల్ల మధుమేహం ప్రభావితం అవుతుంది. మీరు మీ మందులు తీసుకోవడం, వ్యాయామం చేయడం లేదా సరిగ్గా తినడాన్ని నిర్లక్ష్యం చేయవచ్చు. యోగా, ధ్యానం వంటి వాటి వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అవసరమైతే, వృత్తిపరమైన ఆరోగ్యాన్ని పొందమని మేము మిమ్మల్ని ప్రోత్సహిస్తాము. థెరపీ, మెడిటేషన్ గైడెన్స్ మొదలైనవన్నీ మన మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

4. రెగ్యులర్ చెకప్ లు సంవత్సరానికి కనీసం రెండుసార్లు వైద్యుడిని సందర్శించాలి. మధుమేహం ఇతర గుండె జబ్బులను అభివృద్ధి చేసే మీ ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. మీ కొలెస్ట్రాల్, రక్తపోటు మరియు %ా1౩% విలువలను (3 నెలలకు పైగా సగటు రక్త చక్కెర) తెలుసుకోండి. రెగ్యులర్ చెకప్‌లు మీ రక్తంలో చక్కెర స్థాయిలను క్రమంగా పెంచడాన్ని గమనించడంలో మీకు సహాయపడతాయి. మధుమేహం, ప్రీ-డయాబెటిస్‌ను కూడా నివారించడంలో మీకు సహాయపడతాయి.

5. ధూమపానం వద్దే వద్దు మధుమేహం నరాల దెబ్బతినడం, గుండె జబ్బులు, కంటి వ్యాధి, మూత్రపిండాల వ్యాధి, రక్తనాళాల వ్యాధి, స్ట్రోక్, పాదాల సమస్యలు వంటి పరిస్థితులను అభివృద్ధి చేసే మీ ప్రమాదాన్ని పెంచుతుంది. మీరు ధూమపానం చేస్తే ఈ సమస్యలు వచ్చే అవకాశం పెరుగుతుంది. ధూమపానం వ్యాయామం చేయడం కూడా కష్టతరం చేస్తుంది. నిష్క్రమించే ఎంపికల గురించి మీ వైద్యుడిని సంప్రదించండి.

6. ఆల్కహాల్ ను కట్టడి చేయాలి అధిక మొత్తంలో బీర్, వైన్, ఆల్కహాల్ పానీయాలను నివారించడం వల్ల రక్తంలో చక్కెరను నిర్వహించడం సులభం అవుతుంది. ఆల్కహాల్ ను అతిగా అస్సలే తీసుకోవద్దు. ఆల్కహాల్ రక్తంలో చక్కెర స్థాయిలలో అధిక పెరుగుదల లేదా తగ్గుదలకి కారణమవుతుంది. ఆల్కహాల్ తీసుకునే ముందు, మీ రక్తంలో చక్కెరను తనిఖీ చేయండి. క్షీణతను నివారించడానికి జాగ్రత్తలు తీసుకోండి. మీకు మధుమేహం ఉన్నట్లయితే మీరు తాగుతున్నప్పుడు తినండి. ఇన్సులిన్ లేదా ఇతర మందులు వాడండి.

# వైకుంఠ చతుర్దశి ఎప్పుడు? హరి-హర పూజకు ఈ రోజు ఎందుకు అంత ప్రాముఖ్యత?



వైకుంఠ చతుర్దశి హిందువులకు చాలా ముఖ్యమైన రోజు. ఇది ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో వచ్చే శుక్ల పక్ష చతుర్దశి నాడు జరుపుకుంటారు. ఈ రోజు శివుడు మరియు విష్ణువుల ఆరాధనకు అంకితం చేయబడింది. ఈ వైకుంఠ చతుర్దశి నాడు హరి-హర(విష్ణు-శివుడు) కు దేశమంతటా ప్రత్యేక పూజలు జరుగుతాయి.

వైకుంఠ చతుర్దశిని ఎవరైతే భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉండి పూజిస్తారో వారికి మోక్షం లభిస్తుందని, జీవితంలో కష్టాలు తొలగిపోతాయని విశ్వాసం. వైకుంఠ చతుర్దశి రోజున శివుడు విష్ణువుకి సుదర్శన చక్రాన్ని ఇచ్చాడు. ఈ రోజున శివుడు, విష్ణువు ఇద్దరూ ఆకస్మిక రూపంలో ఉంటారు. ఈ రోజున 1000 తామర పువ్వులతో విష్ణువును పూజించిన వ్యక్తి, అతని కుటుంబం వైకుంఠ ధామం పొందుతాడని నమ్ముతారు.

ఈ సంవత్సరం వైకుంఠ చతుర్దశి ఎప్పుడు జరుపుకుంటారు,

వైకుంఠ చతుర్దశి తిథి కార్తీక మాసంలోని శుక్ల పక్ష చతుర్దశి తేదీ ప్రారంభమవుతుంది: అంటే నవంబర్ 6 2022, ఆదివారం, సాయంత్రం 4:28 గంటలకు ప్రారంభమవుతుంది మరుసటి రోజు నవంబర్ 7 చతుర్దశి తిథి సాయంత్రం 4:15 గంటలకు ముగుస్తుంది. శాస్త్రాల ప్రకారం, విష్ణువు నిశిత కాలంలో వైకుంఠ చతుర్దశి నాడు పూజిస్తారు, అందుకే వైకుంఠ చతుర్దశిని నవంబర్ 6న జరుపుకుంటారు.

వైకుంఠ చతుర్దశి 2022 ముహూర్తం నిశితకాల పూజ ముహూర్తం - 06 నవంబర్ 2022, 11:45 PM నుండి 12:37 PM వరకు ఉదయం పూజ సమయాలు - 06 నవంబర్ 2022, 11.48 AM - 12.32 PM

వైకుంఠ చతుర్దశి ప్రాముఖ్యత కార్తీక పూర్ణిమకు ఒకరోజు ముందు వైకుంఠ చతుర్దశి జరుపుకుంటారు. హిందూ క్యాలెండర్ ప్రకారం, కార్తీక మాసంలో శుక్ల పక్ష చతుర్దశి తేదీకి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. దీనిని బైకుంఠ లేదా వైకుంఠ చతుర్దశి అంటారు. ఈ రోజున శ్రీమహావిష్ణువును పూజించడం వల్ల శివుని అనుగ్రహంతో సన్యాసి వైకుంఠధామాన్ని పొంది పాపాలు పోగొట్టుకుంటాడని నమ్మకం. దేవ్ దీపావళికి ఒక రోజు ముందు జరుపుకుంటారు. వారణాసి, ఋషికేశ్ మొదలైన పవిత్ర ప్రదేశాలలో దీనిని అత్యంత వైభవంగా జరుపుకుంటారు. వైకుంఠ చతుర్దశి చాలా ప్రత్యేకమైన రోజు ఎందుకంటే ఈ రోజున విష్ణువు మరియు శివుడు పూజిస్తారు. శివ పురాణం ప్రకారం వైకుంఠ చతుర్దశి రోజున శివుడు విష్ణువుకి సుదర్శన చక్రాన్ని ఇచ్చాడు. మత విశ్వాసాల ప్రకారం, ఈ రోజున భక్తుడు విష్ణువును 1000 తామర పువ్వులతో పూజిస్తే, అతను వైకుంఠధామంలో స్థానం పొందుతాడని చెబుతారు. అలాగే, ఈ రోజున మరణించిన వ్యక్తి నేరుగా స్వర్గానికి చేరుకుంటాడు. జనన మరణ బంధాల నుండి విముక్తి పొంది మోక్షాన్ని పొందుతాడు.

వైకుంఠ చతుర్దశి పూజా విధానం చతుర్దశి రోజున పొద్దున్నే లేచి స్నానం చేసి, ఉపవాసం ఉండి సంకల్పం తీసుకోవాలి. ఆ తర్వాత శ్రీ హరివిష్ణువును 108 తామరపూలతో పూజించండి. ఈ రోజున శివారాధన కూడా చేయాలి. ఈ రోజంతా విష్ణు, శివ నామాలను జపించండి. పూజ సమయంలో ఈ మంత్రాన్ని తప్పనిసరిగా జపించాలి.. 'వినా యో హరిపూజాన్ తు కుర్యాద్ రుద్రస్య చర్చనం. వృత్తా తస్య భవేత్పూజా సత్యమేతద్వాచో మామ్..' మంత్రాన్ని జపించండి.

# డయాబెటీస్ బాధితులు కొబ్బరి నీళ్లు తాగొచ్చా? ఇది శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసా



కొబ్బరి నీరు తాగడం ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. ఎందుకంటే ఇది కూడా సహజమైన పానీయం. టెట్రాప్యాక్ లేదా బాటిల్ జ్యూస్‌లు, శీతల పానీయాల కంటే ఇది మంచిది. ఇది ఎక్కువగా గ్రామాల నుండి నగరాలకు రవాణా చేయబడుతుంది. సముద్ర తీరానికి వెళ్లే వారు ఖచ్చితంగా కొబ్బరి నీటిని తీసుకుంటారు. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులు దీనిని తాగవచ్చా? కొబ్బరి నీళ్లలో సహజసిద్ధమైన చక్కెర ఉంటుంది. కొంచెం తీపిగా ఉంటుంది కాబట్టి, డయాబెటిక్ పేషెంట్లు దీన్ని తాగడానికి ఎప్పుడూ భయపడతారు.

కొబ్బరి నీటిలో పాల కంటే ఎక్కువ పోషకాలు ఉన్నాయి. ఇందులో కొవ్వు తక్కువగా ఉంటుంది. అలాగే దీన్ని నిత్యం తీసుకునే వారి శరీరానికి పొటాషియం, సోడియం, కాల్షియం, మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు అందుతాయి.

కొబ్బరినీళ్లు తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ బయటకు వెళ్లి, రోగాల బారిన పడకుండా ఉంటారు.

మధుమేహ వ్యాధిగ్రస్తులు కొబ్బరి నీరు త్రాగవచ్చు.. వారు ప్రతిరోజూ ఈ సహజ పానీయాన్ని త్రాగాలి. ఎందుకంటే ఇది వారి ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కారణంగా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. కొబ్బరి నీళ్లలో ఉండే మెగ్నీషియం ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కొబ్బరి నీళ్ల తాగడం వల్ల శరీరంలో నీటి కొరత తొలగిపోతుంది. అదే సమయంలో వారు అద్భుతమైన శక్తిని పొందుతారు.

# వాయు కాలుష్యంతో చర్మ సమస్యలు.. ఈ టిప్స్ పాటిస్తే మిలమిల మెరిసిపోయే స్కిన్ టోన్ మీ సొంతం



పెరిగిపోతున్న వాయు కాలుష్యం తీవ్ర విపత్కర పరిస్థితులకు దారి తీస్తోంది. రోజు రోజుకు అధికమవుతున్న పొల్యూషన్ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఢిల్లీలో వాయు కాలుష్యం కారణంగా ఎలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయో మనం చూస్తూనే ఉన్నాం. అక్కడి గాలిలో నాణ్యత ప్రమాణాలు దారుణంగా పడిపోవడంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో పాటు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోం అవకాశం ఇస్తోంది. ఇటీవలి కాలంలో ప్రపంచ దేశాలను వాయు కాలుష్యం కలవరపెడుతోంది. ఇది ఊపిరితిత్తుల ఆరోగ్యానికి దెబ్బ తీస్తుంది. అంతే కాకుండా చర్మాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. వాయు కాలుష్యం కారణంగా.. చర్మం తేమను కోల్పోతుంది. దీంతో అనేక రకాల చర్మ సంబంధిత సమస్యలు ఇబ్బంది పెడతాయి. ముఖంపై నల్ల మచ్చలు, ఫైన్ లైన్లు, ముడతలు వంటి సమస్యలూ వస్తాయి. కాబట్టి వాయు కాలుష్యం నుంచి రక్షించుకునేందుకు నిపుణులు కొన్ని చిట్కాలను సూచిస్తున్నారు.

హైడ్రేటెడ్ గా ఉండండి: వాయు కాలుష్యం నుంచి చర్మాన్ని రక్షించడానికి దానిని హైడ్రేట్ గా ఉంచడం చాలా ముఖ్యం. ప్రతి రోజూ కనీసం 3 లీటర్ల నీరు తాగాలి. నీరు తాగడం ద్వారా శరీరంలోని చర్మ కణాలు సజావుగా పని చేస్తాయి. చనిపోయిన చర్మ కణాలు తొలగిపోతాయి. తగినంత నీరు తాగడం చర్మానికి మాత్రమే కాకుండా ఆరోగ్యానికీ మంచి ప్రయోజనం కలిగిస్తుంది.

ఫేస్ మాస్కులు.. చర్మ సమస్యలను తగ్గించుకోవడానికి, చర్మం దాని సహజవంతమైన కాంతిని కోల్పోకుండా ఉండటానికి ఫేస్ ప్యాక్, మాస్క్ చక్కగా ఉపయోగపడుతుంది. బొప్పాయి, కాఫీ, అరటిపండు పాలను ఉపయోగించి ఇంట్లోనే మాస్కులు తయారు చేసుకోవచ్చు. ఇవి చర్మాన్ని వాయు కాలుష్యం నుంచి రక్షించడమే కాకుండా కాంతివంతంగా మార్చడంలో సహాయపడతాయి.

మాస్క్ ధరించండి: వాహనాల, ఫ్యాక్టరీల నుంచి వచ్చే పొగ వాయు కాలుష్యానికి ప్రధాన కారణాలలో ఒకటి. ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. బయటికి వెళ్లేటప్పుడు ఫుల్ స్లీవ్‌లు ధరించాలి. ముఖాన్ని మాస్కులతో కప్పుకోవాలి.

ఫేషియల్ ఆయిల్స్ ఉపయోగించండి: మాయిశ్చరైజర్ కు బదులు ఫేషియల్ ఆయిల్ వాడడం మంచి ప్రయోజనాన్ని ఇస్తుంది. ఇది కాలుష్య కారకాలు చర్మంలోకి ప్రవేశించకుండా అడ్డుకుంటుంది. ముఖాన్ని కడుక్కున్న తర్వాత మంచి ఫేషియల్ ఆయిల్‌ను అప్లై చేయడం చాలా ముఖ్యం.

ధూమపానం మానుకోండి: పొగాకు ఉత్పత్తుల నుంచి వచ్చే పొగ చిక్కటి ధూమ రేణువులను ఉత్పత్తి చేస్తుంది. ఇది వాయు కాలుష్య కారకాలలో ఒకటి. ధూమపానం రక్తనాళాలపై కూడా చెడు ప్రభావం చూపుతుంది. ధూమపానానికి బానిస అయితే.. ఆ అలవాటును మానుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.

# చలికాలంలో గుండె పోటు ప్రమాదం



చలికాలం వచ్చేసింది. ఇప్పటికే చలి తన పంజాను విసురుతోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చలికాలం వస్తు వస్తూ తన వెంటనే ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలను వెంట తీసుకువస్తుంది. మరీ ముఖ్యంగా చలి కాలం హృద్రోగులకు ఎంతో కీడు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. చలికాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా గుండె పోటు వచ్చే అవకాశాలు ఉంటాయని చెబుతున్నారు. ఇంతకీ చలికాలంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా గుండె పోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు.

చలికాలంలో అవసరమైతే తప్ప బయటకు రాకూడదని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా హృద్రోగ సమస్యలతో బాధపడుతున్నవారు వీలైనంత వరకు ఇంట్లోనే ఉండడానికి ప్రయత్నం చేయాలి. మరీ ముఖ్యంగా ఉదయం 8 గంటలకు ముందు రాత్రి 6 గంటల తర్వాత బయట తిరగకుండా ఉండాలి.

వింటర్‌లో కచ్చితంగా ఉన్ని దుస్తువులను ధరించాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా తల, చేతులు, పాదాలను కవర్ చేస్తూ క్యాప్, గ్లౌజ్‌లు వంటి వాటిని ధరించాలి.

చలి కాలంలో జ్వరాలు వస్తే గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఈ కాలంలో ఏమాత్రం అనారోగ్యంగా అనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించడం ఉత్తమం.

సహజంగానే ఆల్కహాల్ శరీరంలో రక్తప్రసరణను ప్రభావితం చేస్తుందనే విషయం తెలిసిందే. ఆల్కహాల్ శరీరాన్ని వేడి చేస్తుంది. శరీరంలో వేడి, బయట చల్లటి వాతావరణం ఉండడం కారణంగా గుండె జబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

చలికాలంలో వ్యాయామం క్రమం తప్పకుండా చేయడం చేయాలి. దీనివల్ల గుండె ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చు. వాకింగ్, జాగింగ్ వంటి వాటిని కొనసాగించాలి. అయితే ఉదయం పూట మంచు కురిసే సమయంలో బయటకు రాకుండా ఇంట్లోనే వ్యాయామం చేసుకోవడం ఉత్తమం.

చలికాలంలో రక్తపోటను క్రమం తప్పకుండా చెక్ చేసుకుంటూ ఉండాలి. బీపీలో అనూహ్య మార్పులు కనిపిస్తే తగిన చికిత్స తీసుకోవాలి.

సాధారణంగా చలికాలం నీరు తక్కువ తాగుతుంటారు. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ సరిపడ నీరు తాగాలని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా జాగా పండ్లు, కూరగాయలను కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకోవాలని చెబుతున్నారు.

# మలబద్ధకం సహా అన్ని సమస్యలకు అద్భుత ఔషధమిదే, కేవలం మూడ్రోజుల్లో మటుమాయం



ప్రస్తుత బిజీ జీవితం కారణంగా ఆరోగ్యంపై శ్రద్ధ తక్కువైపోయింది. అందుకే వయస్సు పెరిగే కొద్దీ సమస్యలు అధికమౌతున్నాయి. ఇందులో మలబద్ధకం సహా కడుపు సంబంధిత సమస్యలు చాలా ఉంటాయి. ఫలితంగా మొత్తం లైఫ్‌స్టైల్ ప్రభావితమౌతుంది. ఈ పరిస్థితి నుంచి గట్టెక్కేందుకు కొన్ని చిట్కాలు పాటిస్తే..చాలా రకాల సమస్యల్నించి ఉపశమనం పొందవచ్చు.

**జాంకాయలు:** మలబద్ధకం సమస్యకు జాంకాయలు అద్భుతంగా పనిచేస్తాయి. ఇందులో చాలా రకాల న్యూట్రియంట్లు ఉన్నాయి. మరోవైపు ఫైబర్ కూడా అత్యధికం. ఇది కడుపు సంబంధిత చాలా సమస్యలకు ప్రయోజనం కల్గిస్తుంది. ముఖ్యంగా మలబద్ధకం సమస్యకు జాంకాయలు అద్భుత ఔషధమని చెప్పవచ్చు.

**సూప్:** జాంకాయలతో సూప్ కూడా చేయవచ్చు. జాంకాయలు నేరుగా తినడం ఇష్టం లేకపోతే సూప్ రూపంలో తీసుకోవచ్చు. జాంకాయ గుజ్జు తీసి ఓ గిన్నె నీళ్లలో వేసి ఉడికించాలి. ఆ తరువాత వడకాయాలి. ఆ తరువాత జాంకాయ గుజ్జును వేరు చేసి అందులో దాల్చినచెక్క, నల్ల మిరియాలు, ఉప్పు వేసి కలపాలి. ఇవి గట్టిగా అయ్యేంతవరకూ వండాలి. ఈ సూప్‌లో కొద్దిగా పుదీనా ఆకులు, నల్ల ఉప్పు వేసి తింటే మంచి ఫలితాలుంటాయి.

జాంకాయలతో ఇంకా చాలా ప్రయోజనాలున్నాయి. జాంకాయలు పంటి సమస్యకు అద్భుతంగా పనిచేస్తాయి. నోటి పూత వంటివాటిని నిరోధిస్తాయి. చిగుర్ల నొప్పి ఉన్నప్పుడు లేత జామాకులు నమిలితే తక్షణం ఉపశమనం లభిస్తుంది. జాంకాయ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

## గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం- ఎమ్మెల్యే బాబురావు



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): వైయస్సార్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అవలంబిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర అసెంబ్లీ ఎస్సీ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ బాబురావు ఇంటింటికి తిరిగి తమ ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అమలు అవుతున్నాయో లబ్ధిదారులు ను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మత్స్యకారులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. నవరత్నాలు విద్యాదీవన వృద్ధులు ఒకటో తారీకు పెన్షన్, మహిళా మణులకు 18000/- ఇతర పథకాలు వాటి ఫలితాలు అందరినీ పేరుపేరునా జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ త చక్కగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు వికలాంగులకు వీల్ చైర్ మరియు ట్రై చక్ర వాహనాలు స్కీం ను వినియోగించు కోవాలని వాలంటీర్లు కు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి జడ్పీటీసీ కాసులమ్మ, వై నాగేష్, అప్పలరాజు,ఏక్కీ నూకరాజు,లోడగల చంద్రావు, గొర్ల బాబురావు, ఎస్ గోవింద,నల్లాల రామకృష్ణ, బొల్లం బాబ్జి,వి బాబ్జి, అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు స్థానిక నాయకులు వై ఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 87వ వార్డ్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం



గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 87 వ వార్డు పరిధిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శనివారం విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు జీవీఎంసీ 87 వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొన్నారు . ఆయన ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలపరచిన అభ్యర్థి గాడు చిన్ని కుమారి లక్ష్మి గెలుపు కై ప్రతి ఒక్కరు కార్యచరణ ప్రణాళిక రూపొందించుట కై మరియు పట్టభద్రులైన ప్రతి ఒక్కరి చేత ఓటు నమో చేయించే విధంగా ప్రతి కార్యకర్త తన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైయస్సార్ పార్టీ అరాచక పాలన ప్రజలు గమనిస్తూ ఉన్నారని , త్వరలోనే ఓటర్లు బుద్ధి చెప్పేందుకు ఎదురు చూస్తున్నారని చెప్పారు. తెలుగు తమ్ముళ్లు ఇప్పటినుంచె ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ ప్రతిభను ప్రజల ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత నర చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లో విజయ పతాకం ఎగరవేయటం ఖాయమని జోష్యం చెప్పారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు రాజన్ రాజు , విజయరామరాజు , సెక్రెటరీ సత్తిబాబు, జీవీ. రమణ, వై. భాస్కర్ రావు, డీవీ. సూరి బాబు, బి.సన్యాసి, అప్పారావు, పైడిరాజు, సూరిబాబు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## 15 నుంచి 29 వరకు వెల్లూర్ లో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ

పాడేరు, (విశాఖ సమాచారమ్): తమిళనాడులోని వెల్లూర్ జిల్లా క్రీడా ప్రాంగణంలో ఈనెల 15వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ఆర్మీ రిక్రూ ట్మెంట్ ర్యాలీ నిర్వహించనున్నట్లు చెన్నై రిక్రూట్మెంట్ కార్యాలయం శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల అభ్యర్థుల కోసం ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ జరుగుతుందన్నారు. అగ్నివీర్ (పురుషులు). అగ్నివీర్ (మహిళా మిలిటరీ పోలీస్), సోల్జర్ టెక్నికల్ నర్సింగ్ అసిస్టెంట్, వెటర్నరీ నర్సింగ్ అసిస్టెంట్, సైన్యంలోని జూనియర్ కమిషన్ ఆఫీసర్ ఉద్యోగాలకు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. ఆన్ లైన్ లో www.joinindianarmy.nic.in అనే వెబ్సైట్ లో నమోదు కావచ్చన్నారు. ర్యాలీకి ఖచ్చితమైన ధ్రువ పత్రాలతో హాజరుకావాలని కోరారు. దళారులకు స్థానం లేదని, అర్హత మేరకు పారదర్శకంగా ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు.

# త్రిచక్ర వాహనాల దరఖాస్తు గడువు పొడిగింపు

పాడేరు, (విశాఖ సమాచారమ్): విభిన్న ప్రతిభావంతులు (శారీరక అంగ వైకల్యం) ప్రభుత్వం ఉచితంగా అందజేసే మూడు చక్రాల వాహనాలు పొందడానికి ఈ నెల 15వ తేదీ వరకు గడువు పెంచినట్లు విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సహాయ సంస్థ సహాయ సంచాలకులు సి.హెచ్. సుబ్బి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలని, వారి కుటుంబ వార్షిక ఆదాయము మూడు లక్షల రూపాయలు లోపుగల 70 శాతం వికలాంగత్వం ఉన్న అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సహాయ సంచాలకులు స్పష్టం చేసారు. అదేవిధంగా అభ్యర్థులు కనీసం పదోతరగతి చదివి ఉండాలని, స్వయం ఉపాధి పొందుతున్నవారు మండల, మున్సిపల్ అధికారులతో కనీసం ఏడాది నుంచి వ్యాపారం చేస్తున్నట్లు ధ్రువీకరణ పత్రం తీసుకొని ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. విద్యార్థులైతే, యూనివర్సిటిలో లేదా ఏదైనా కళాశాలలో రెగ్యులర్ గా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుతూ ఉన్నవారు ఆయా కళాశాల ఉన్నతాధికారుల నుంచి బోనఫైడ్ ధ్రువ పత్రం ఆన్ లైన్ అప్లోడ్ చేయాలన్నారు. యస్.సి/యస్.టి అభ్యర్థులైతే కుల ధ్రువీకరణ పత్రం జత చేయాలి. అభ్యర్థి ఎంపిక కాబడిన తదుపరి రెండు నెలలలోపు మోటార్ వెహికిల్ నడుపుటకు డ్రైవింగ్ లైసెన్సు పొంది ఉండాలి. మోటార్ వెహికిల్ కొరకు గతములో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసిననూ, మంజూరు కాకుండా ఉన్న అభ్యర్థులు మరల ఆన్ లైన్ లో ఆంధ్రప్రదేశ్ కు చెందిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసారు.

కావున విశాఖపట్నం మరియు అల్లూరి సీతారామ రాజు జిల్లా లకు చెందిన శారీరక దివ్యంగ అభ్యర్థులు వెబ్ సైట్ www.apdascac.ap.gov.inలో దరఖాస్తు చేసుకొని, హార్డ్ కాపీలను సహాయ సంచాలకులు/జిల్లా మేనేజర్, విభిన్న ప్రతిభావంతుల మరియు వయో వృద్ధుల సహాయ సంస్థ కార్యాలయము, రాణి చంద్ర మణీ దేవి ఆసుపత్రి ప్రాంగణం, పెద వాల్తేరు జంక్షన్, విశాఖపట్నంనకు అందచేయవచ్చని, ఇతర వివరములకు కార్యాలయ ఫోన్ నెం. 0891-2952585 ను కార్యాలయ పని వేళలో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## పశ్చిమ నియోజకవర్గంలో ఈనెల 4 నుండి 6 వరకు ఎమ్మెల్సీ ఓటు హక్కుపై అవగాహన



గాజువాక, (విశాఖ సమాచారమ్): పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు గణబాబు ఆదేశాలతో 62వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మజ్జి మాలినాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం శనివారం 62వ వార్డు దుర్గానగర్ లో టిడిపి కార్యాలయం లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి నిర్వాహకులు ఈనెల నాలుగు నుండి ఆరో తేదీ వరకు ఎమ్మెల్సీ వాటర్ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పరిసర ప్రాంతాలలో డిగ్రీ పట్టబద్ధులు అయినటువంటి ఓటర్లకు ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఉన్నట్లయితే ఈ కార్యక్రమంలో నీలాపు జోగి కోరుబిల్లి రాము, ఆది, త్రినాథ్, అప్పన్న, మైలపిల్లి శ్రీను మురళి, దొప్ప సన్యాసిరావు, సూరి బాబు, భూలోక, నాగరాజు, గంగాధర్, రూప, మహిళలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# మంత్రి అమర్నాథ్ అనకాపల్లి నియోజకవర్గం అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మంత్రి అమర్నాథ్ అనకాపల్లి శాసనసభ్యునిగా మూడున్నర సంవత్సరాల కాలంలో అనకాపల్లి నియోజక వర్గంలో చేసిన అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని జనసేన అనకాపల్లి నియోజకవర్గం ఇన్చార్జ్ పరుచూరి భాస్కరరావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బైపాస్ రోడ్ లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనకాపల్లి అభివృద్ధిపై చర్చించేందుకు స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్ లో సిద్ధం కావాలని ఆయన అన్నారు. ఎమ్మెల్యేగా మూడేళ్లు నియోజకవర్గం గాలికి వదిలేసారని మంత్రి పదవి వచ్చిన తర్వాత జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను విమర్శించడమే కార్యక్రమం గా పెట్టుకున్నారని ఆయన విమర్శించారు. జీవీఎంసీ కార్యాలయంలో ఉన్న కంపోస్ట్ యార్డును తరలించలేని పరిస్థితుల్లో మంత్రి ఉన్నారని, తను అనకాపల్లి ఇన్చార్జిగా ఉన్నప్పుడు కొత్తూరు లో ఉన్న కంపోస్ట్ యార్డును విశాఖ మధురవాడకు తరలించానని అన్నారు. అయ్యన్నపాత్రుడు రెండు గజాల స్థలాన్ని ఆక్రమించారని అరెస్టులు చేయించి కక్ష సాధింపులకు దిగిన వైసీపీ ప్రభుత్వం కసింకోట మండలంలో 500 ఎకరాలు భూమిలో కొండలు వ్యవసాయ కాలువలు వాగులు 150 ఎకరాల వరకు కబ్జా



చేశారని దీనిపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుందని నిలదీశారు. త్వరలో ఈ భూదందాపై నిగ్గు తేలే వరకు వంటావార్పు కార్యక్రమాలు అక్కడ నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. మంత్రి అమర్నాథ్ కు క్రసర్ల మీద క్వారీల మీద ఉన్న ప్రేమ నియోజకవర్గ అభివృద్ధిపై లేదని విమర్శించారు . నియోజకవర్గంలోని ఎస్ జి హెచ్ కంపెనీ క్రషర్స్ కు పర్మిషన్లు ఉన్నాయా తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీని అధికారంలోకి వచ్చిన వెంటనే తెరిపిస్తామని హామీలు ఇచ్చి ముఖ్యమంత్రి జగన్ మంత్రి అమర్నాథ్ రైతులను కార్మికులను మోసం చేశారన్నారు. ప్రజలు 151 సీట్లు ఇచ్చి గెలిపిస్తే కక్ష సాధింపులతో ప్రజావేదిక కూల్చివేత నుండి నిన్నటి ఇప్పటం వరకు వైసిపి కక్ష సాధింపులకు దిగుతుందని ఆయన అన్నారు ఆక్రమణల పేరిట అక్కసుతో కూల్చివేతలకు తెర లేపారని ఆయన విమర్శించారు. రానున్న 15 నెలల కాలంలోనైనా అమర్నాథ్ జిల్లా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, ఆయన తండ్రి గుడివాడ గురునాథరావుకు మంచి పేరు తేవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వైసీపీ అధినేత జగన్ పాలనలో రాష్ట్రం వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్లే రాష్ట్రంలో అభివృద్ధి పనులకు నిదర్శనమని వ్యంగ్యంగా అన్నారు. విశాఖ జిల్లా పరిపాలన వికేంద్రీకరణ చేసే ముందు పంచాయతీ పాలన వికేంద్రీకరణ చేస్తే బాగుంటుందని హితవు బలికారు. మంత్రి అమర్నాథ్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పైవ్యక్తిగత విమర్శలకు దిగితే జన సైనికులు సహించరని ఆయన హెచ్చరించారు. పోలీసులను అడ్డుపెట్టుకొని పరిపాలన చేయడం సిగ్గుచేటని, పోలీస్ అధికారులు అధికార పార్టీకి కొమ్ము కాయడం మానుకోవాలని లేకుంటే భవిష్యత్తులో అధికారం మారితే ఇబ్బందులు పడతారని అన్నారు. సమావేశంలో జనసేన నాయకులు గంజి సత్యా రావు పావాడ కామరాజు, మంగా ఈశ్వర్, కొట్ని సూరిబాబు ఉత్తాడ రామరాజు, విల్లూరి హరి ,బుద్ధ రామ్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

## 50 మంది వాలంటీర్ల భర్తీకి దరఖాస్తులకై ఆహ్వానం



పాడేరు, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామరాజు జిల్లాలో జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న50 గ్రామ వాలంటీర్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ 50 ఖాళీలు భర్తీతో అన్ని గ్రామ సచివాలయాలకు గ్రామ వాలంటీర్లు ఉంటారని తద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలోని యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

గ్రామ వాలంటీర్ల భర్తీ కి ఆయా మండల అభివృద్ధి అధికారులు ఈ నెల 07వ తేదీన నోటిఫికేషన్ జారీ చేస్తారని, 8వ తేదీ నుండి 10వ తేదీ సాయంత్రం 05.00 గంటలవరకు దరఖాస్తులు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. 11 వ తేదీన ధరఖాస్తులు పరిశీలించి 14వ తేదీన సెలక్షన్ కమిటీ మౌఖిక పరీక్ష నిర్వహిస్తుందని, ఎంపికైన అభ్యర్థులకు 15వ తేదీన తెలియజేసి 16వ తేదీన ఒక రోజు శిక్షణను ఇచ్చి 17వ తేదీన నియామక ఉత్తర్వులు జారీ చేస్తారని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాలలో గల ఖాళీలను వెల్లడించారు. చింతూరు మండలంలో 10, జి. మాడుగుల మండలం లో 07, జి.కే వీధిలో 05, అడ్డతీగల, పాడేరు, మండలంలలో నాలుగేసి ఖాళీలు, కొయ్యూరు, మారేడుమిల్లి, వి.ఆర్. పురం, వై. రామవరం మండలంలలో మూడేసి, చింతపల్లి, రాజవొమ్మంగి మండలాలలో రెండేసి ఖాళీలు, హుకుంపేట, దుంబ్రిగుడ, కూనవరం, రంపచోడవరం, మండలాల్లో ఒక్కొక్కటి చొప్పున వలంటీర్ల ఖాళీలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

## సూర్యకాంతం (సినీ నటి)



గయ్యాళి పాత్రలకు బ్రాండ్ అంబాసిడరైనా , మనిషిగా మంచి మనసున్న సూర్యకాంతం అక్టోబర్ 28, 1924న వెంకట కృష్ణరాయపురం బ్రాహ్మణ అగ్రహారంలో పొన్నాడ అనంతరామయ్య, వెంకటరత్నమ్మ తల్లిదండ్రులకు జన్మించారు.

విజయాలు సహజ నట కళా శిరోమణి, హాస్య నట శిరోమణి, బహుముఖ నటనా ప్రవీణా, రంగస్థల శిరోమణి

పెద్దిబొట్ల చలపతిరావు (హైకోర్టు జడ్జి) ప్రసిద్ధ నటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు ఒకసారి టెలివిజన్ ఇంటర్వ్యూలో తాను హాస్యానికి సూర్యకాంతంతో స్వయంగా ఇలా అన్నానని చెప్పాడు - "నువ్వు తెలుగు భాషకు చేసిన అన్యాయం ఒకటుంది. 'సూర్యకాంతం' అనే చక్కని పేరు ఇంకెవరూ పెట్టుకోకుండా చేశావు"

సూర్యకాంతం తూర్పు గోదావరి జిల్లా కాకినాడ దగ్గరున్న వెంకట కృష్ణరాయపురంలో 1924 అక్టోబర్ 28న తన తల్లితండ్రులకు 14వ సంతానంగా జన్మించింది. ఆరేళ్ళ చిన్న వయసులోనే పాడటం, నాట్యమాడటం నేర్చుకొంది. హిందీ సినిమా పోస్టర్లు బాగా ఆకర్షించాయి. సినిమాల్లో నటించాలనే కోరికతో మద్రాస్ చేరుకొంది.

మొదట జెమిని స్టూడియో వారి చంద్రలేఖ సినిమాలో డాన్సర్ అవకాశం వచ్చింది. అప్పట్లో నెలకు 65 రూ. జీతం ఇవ్వబోతే నిర్మాతతో తన అసంతృప్తిని తెలుపగా 75 రూపాయలు చేశారు. తరువాత ధర్మాంగద (1949)లో ఆమెది మూగవేషం. ధర్మాంగద టైములో చిన్నా చితకా వేషాలువేసినా తరువాత లీలా కుమారి సాయంతో మొదటిసారిగా నారద నారది సినిమాలో సహాయ నటిగా అవకాశం వచ్చింది. చిన్న చిన్న పాత్రలు నచ్చక జెమినీ స్టూడియో నుంచి బయటకు వచ్చేసింది. మనసులో బొంబాయికి వెళదామని ఉన్నా అందుకు ఆర్థిక స్తోమత సరిపోక ఆ ఆలోచనను విరమించు కొంది.

ఆ సమయంలో సహాయ నటిగా గృహప్రవేశం సినిమాలో అవకాశం వచ్చింది. తరువాత తన కల అయిన హీరోయిన్ వేషం సౌదామిని చిత్రం ద్వారా వచ్చింది. కానీ ఆ సమయంలో కారు ప్రమాదం జరిగి ముఖానికి గాయం అవడంతో ఆ అవకాశం తప్పిపోయింది. బాగైన తరువాత సంసారం చిత్రంలో మొట్టమొదటి సారిగా గయ్యాళి అత్త పాత్ర వచ్చింది. తరువాత తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా ఆంధ్ర సినీమా అభిమానుల గుండెల్లో నిలిపోయేలా జీవితాంతం అవే పాత్రలలో నటించింది.

అసలు సంసారం చిత్రం తరువాత బొంబాయికి చెందిన ఒక నిర్మాత ద్వారా హీరోయిన్ గా అవకాశం వచ్చింది. కానీ తనకు అవకాశం రాక ముందే ఇంకొక హీరోయిన్ ను పెట్టుకొని తీసేసారని తెలియడంతో, "ఒకరి బాధను నా సంతోషంగా తీసుకోలేను" అని ఆ సినిమాను వదిలేసారు. కోడరికం సినిమా ఆమెకు పేరు తీసుకొచ్చింది. బి.నాగిరెడ్డి, చక్రపాణిలు ఆమె లేకుండా సినిమాలు తీసేవారు కారు.రేలంగి - సూర్యకాంతం, రమణారెడ్డి - సూర్యకాంతం, ఎస్.వి.రంగారావు - సూర్యకాంతం- జంటలు, వాళ్ల దృశ్యాలు గుర్తుకు తెచ్చుకుని ఇవాళ కూడా హాయిగా నవ్వుకోవడం తెలుగువారి అలవాటుగా మారింది. కొత్త సినిమా వస్తూంటే అందులో సూర్యకాంతం వుందా? అని ప్రేక్షకులు ఎదురుచూసేవారు.

హాస్యం చెయ్యకపోయినా ఆమె సంభాషణ చెప్పే తీరు, నవ్వు తెప్పిస్తుంది, చేసే చేష్టలు కోపం తెప్పిస్తాయి. అలా అని ఆమె దుష్టపాత్రధారిణి అని కూడా అనలేం. సహాయ నటి అనే అనాలి. గయ్యాళి అత్తకి మారుపేరు సూర్యకాంతం అనిపించుకుంది. ఓర చూపులు చూస్తూ, ఎడంచెయ్యి విసుర్తూ కుడిచెయ్యి నడుం మీద నిలబెట్టి ఆమె చెప్పిన సంభాషణా చాతుర్యంతో ఆమె ధరించిన అత్త పాత్రలు సజీవ శిల్పాలు. సూర్యకాంతం గయ్యాళి కానేకాదు చాలా సున్నితమనస్కురాలు. అయినా ఆమె నిఖార్సయిన మనిషి, కచ్చితమైన మనిషి, సహృదయం గల మనిషి, సహాయపడే మనిషి. ఆమె కడుపునిండా తినేది, పదిమందికీ పెట్టేది. షూటింగ్కి వచ్చినప్పుడల్లా - తనతో ఏవో తినుబండారాలు తీసుకురావడం, అందరికీ పెట్టడం అలవాటు.

షూటింగుల్లో జోకులు చెప్పడం, సూర్యకాంతం సరదాల్లో ఒకటి. ఒక షూటింగులో బయట కేకలు వినిపిస్తున్నాయని 'సైలెన్స్! అవుట్సైడ్' అని ప్రొడక్షన్ మేనేజర్ గట్టిగా అరిచాడు. ఫ్లోర్లో వున్న సూర్యకాంతం 'ఓ!' అని అంతకన్నా గట్టిగా అరిచింది. 'ఏమిటమ్మా?' అని అడిగితే, 'సైలెన్స్ అవుట్ సైడ్ - అని గదా అన్నారు!' అందామె నవ్విస్తూ. అలాంటి అల్లరి వుండేది ఆమెలో. ఓ సినిమాలో నాగయ్యను నానామాటలూ అని, నోటికొచ్చిన తిట్లు తిట్టాలి. షాట్ అయిపోయాక ఆయన కాళ్లమీద పడి 'అపరాధం - క్షమించండి!' అని వేడుకుంది. 'పాత్ర తిట్టిందమ్మా, నువ్వెందుకు బాధపడతావూ? లే!-' అని నాగయ్య లేవనెత్తితే, కన్నీళ్లు తుడుచుకున్న భక్తీ, సెంటిమెంటూ ఆమెవి. దబాయింపూ, కచ్చితత్వమూ ఉన్న మనిషే అయినా, మనసు మాత్రం వెన్న.

మొహమాటపడకుండా తనకి రావాల్సిన పారితోషకాన్ని అడగవలసిన నిర్మాతల్ని గట్టిగా అడిగేది. చివరి దశలో వేషాలు తగ్గిపోయినా, చివరిదాకా నటిస్తూ ఉండాలనే కోరుకునేది. తన ఆరోగ్యం బాగులేకపోయినా, 'నటిస్తాను' అని ధైర్యంగా చెప్పేవారు.

ధర్మాంగద (1949), సంసారం (1950), పెళ్ళిచేసి చూడు, బ్రతుకుతెరువు, కన్యాశుల్కం, దొంగరాముడు, చరణదాసి, శ్రీ గౌరీ మహత్యం, భాగ్యరేఖ, మాయాబజార్, తోడికోడళ్ళు, దొంగల్లో దొర, అప్పుచేసి పప్పుకూడు, మాంగల్యబలం, కృష్ణలీలలు, భాగ్యదేవత, జయభేరి, శాంతినివాసం, ఇద్దరు మిత్రులు, పెళ్లికాని పిల్లలు, భార్యాభర్తలు, వాగ్దానం, వెలుగునీడలు, శభాష్ రాజా, కలసి ఉంటే కలదు సుఖం, మంచిమనసులు, రక్తసంబంధం, సిరిసంపదలు, గుండమ్మకథ, తిరుపతమ్మకథ, నర్తనశాల, పరువు ప్రతిష్ఠ, చదువుకున్న అమ్మాయిలు, మురళీకృష్ణ, మూగమనసులు, డాక్టర్ చక్రవర్తి, ఉయ్యాల జంపాల, నవరాత్రి, సంగీతలక్ష్మి, ఆస్తిపరులు, కన్నెమనసులు, బ్రహ్మచారి, సుఖ దు:ఖాలు, ఉమ్మడికుటుంబం, అత్తగారు-కొత్తకోడలు, వింత కాపురం, బుద్ధిమంతుడు, ఆత్మీయులు, బాలరాజు కథ, దసరాబుల్లోడు, అమాయకురాలు, కాలం మారింది, కొడుకు కోడలు, అందాల రాముడు, సెక్రటరి, గోరంతదీపం, రాధాకృష్ణ, కార్తీక దీపం, వియ్యాలవారి కయ్యాలు, చుట్టాలున్నారు జాగ్రత్త, పెళ్ళిచూపులు, బంధువులు వస్తున్నారు జాగ్రత్త, వన్ బై టూ వంటి చిత్రాల్లోని పాత్రలు పేరుతెచ్చాయి.

## నల్గొండ జిల్లా చేరుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని చేరుకున్న అన్నమయ్య గృహ సాధన చైతన్య రథయాత్ర




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తిరుమల కొండపై సమతా ఆధ్యాత్మిక మూర్తి అన్నమయ్య గృహాన్ని, ఆంజనేయస్వామి విగ్రహాన్ని, అన్నమయ్య విగ్రహ ప్రాంగణాన్నీ పున:ప్రతిష్ఠ చేయాలని కోరుతూ జైభారత్, అన్నమయ్య గృహ సాధన సమితి సంయుక్త అధ్వర్యంలో అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విజయ శంకర స్వామి నేతృత్వంలో అన్నమయ్య గృహ సాధన చైతన్య రథయాత్ర జరుగుతోంది.

గత నెల రోజుల నుండి రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అన్నమయ్య గృహ సాధన చైతన్య రథయాత్రలో భాగంగా శనివారం మధ్యాహ్నాం నల్గొండ జిల్లా చేరుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని చేరుకుంది.

ఈ సందర్భంగా జానపద వృత్తి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు అమనగంటి ఐలయ్య, విజయ అధ్వర్యంలో ఆలయ అర్చకులు గృహ సాధన సమితి జాతీయ అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ విజయ శంకర స్వామిని పుష్పాంజలితో ఆలయంలోకి స్వాగతం పలికారు.అనంతరం అన్నమయ్య గృహ సాధన సమితి, జై భారత్ సేకరించిన 11 లక్షల యాభై వేల సంతకాలకు ఆలయ పూజారులు పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు శర్మ పంతులు శ్రీ విజయ శంకర స్వామిని శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అన్నమయ్య గృహ సాధన సమితి జాతీయ అధ్యక్షులు శ్రీ విజయ శంకర స్వామి మాట్లాడుతూ 2003లో తిరుమలకొండపై కూల్చేసిన సమతా ఆధ్యాత్మిక మూర్తి అన్నమయ్య గృహాన్ని, ఆంజనేయ విగ్రహాన్ని యథాస్థానంలో టీటీడీ బోర్డు వెంటనే నిర్మించాలనీ డిమాండ్ చేశారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్నమయ్య గృహాన్ని, ఆంజనేయ విగ్రహాన్ని తిరుమల కొండపై ప్రతిష్టించాలని అన్నమయ్య గృహ సాధన సమితి, జై భారత్ చేపట్టిన పదకొండు లక్షల సంతకాల సేకరణలో జైభారత్ కార్యకర్తల కృషి అపూర్వం అని అన్నారు.

తిరుమల కొండపై అన్నమయ్య గృహాన్ని, ఆంజనేయ విగ్రహాన్ని ప్రతిష్ఠించే వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్నమయ్య గృహ సాధన సమితి ఉద్యమాన్ని గ్రామ గ్రామాన తీసుకెళ్లేందుకు అన్నమయ్య గృహ సాధన సమితి, జైభారత్ ఉద్యమం సిద్ధంగా ఉందని అన్నమయ్య గృహ సాధన సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి దున్న లక్ష్మేశ్వర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అన్నమయ్య గృహ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరన్న, జైభారత్ జాతీయ కార్యదర్శి సత్యనారాయణ గోల, జైభారత్ బిసి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకన్న, జైభారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శి ఇమ్మయ్య, జైభారత్ రాష్ట్ర నాయకులు రాఘవదాస్, కృష్ణవేణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ కేంద్రంలో పాలు నిల్వలుంటే ఉపేక్షించను



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** లబ్దిదారులకు పాలు పంపిణీ చేయకుండా అంగన్వాడీ కేంద్రాలలో పాల నిల్వలుంటే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. ప్రతీ నెలా బాలింతలకు, గర్భవతులకు, చిన్నారులకు బలవర్ధకమైన పోషకాహారాలను సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఎనిమియా నివారణకు పటిష్టమై చర్యలు తీసుకోవాలని సూచించారు. పాడేరు డివిజన్ పరిధిలోని 11 మండలాల సిడిపి ఓలు, సూపర్ వైజర్లతో శనివారం కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, పోషకాహారం పంపిణీపై సమావేశం నిర్వహించారు. అక్టోబరు నెలకు సంబంధించిన పాలు, గుడ్లు, సంపూర్ణ పోషణ ప్లస్ పూర్తి స్థాయిలో లబ్దిదారులకు పంపిణీ చేసామని దృవీకరణ పత్రం సమర్పించాలని సిడిపి ఓలను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న సరకులు ఎక్కడా నిల్వ ఉండటానికి లేదని స్పష్టం చేసారు. చిన్న పిల్లలకు పాలు సరఫరాలో జాప్యం చేయకూడదని అన్నారు. లబ్దిదారులు అంగన్వాడీలకు ఏకారణం చేతనైనా రాకపోతే ఇళ్లకు సరుకులు పంపించాలని ఆదేశించారు.

**డీలర్లు సక్రమంగా ఆయిల్ సరఫరా చేయడం లేదు**

డీలర్లకు ఆయిల్ సరఫరా చేస్తున్నారని అంగన్వాడీ కేంద్రాలకు డీలర్లు సకాలంలో పంపిణీ చేయడంలేదని సిడిపి ఓలు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. నిత్యావసర సరకులు పంపిణీకి ముందుగానే థంబ్ అథెంటికేషన్ వేయించి తరువాత సరకులు పంపిణీ చేయడంలేదని సిడిపిఓ వివరించారు.

బియ్యం, ఆయిల్ పంపిణీలో సమస్యలుంటే తాహశీల్దార్లలకు, సబ్ కలెక్టర్కు ఫిర్యాదు చేయాలని సిడిపి ఓలకు సూచించారు. పాలు పంపిణీ చేయడానికి ఎదురవుతున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు.

సెంకండరీ ట్రాన్స్పోర్టేషన్కు ఎన్ని వాహనాలు ఉన్నాయి? నెలకు ఎన్ని వాహనాలు పెట్టాలి, ఎన్ని పెడుతున్నారని ప్రశ్నించారు. పూర్తి స్థాయిలో వాహనాలను ఏర్పాటు చేయవలసిన బాధ్యత కాంట్రాక్టరు పైనే ఉందన్నారు.

**సిడిపి ఓలు క్లస్టర్ స్థాయిలో సమావేశాలు**

సిడిపి ఓలు క్లస్టర్ల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సూపర్ 20 అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని చెప్పారు. వై ఎస్ ఆర్ సంపూర్ణ పోషణ సక్రమంగా పంపిణీ చేసి రక్తహీనత లోపాలను నివారించాలన్నారు. అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు పనిచేయకుండా బినామీలతో పనిచేయడానికి వీలు లేదన్నారు. అటువంటి ఉంటే సిడిపిఓలు పిడి దృష్టికి తెచ్చి పరిష్కరించాలన్నారు. గర్భవతుల పర్యవేక్షించాలన్నారు. అంగన్వాడీ సేవల్లో వినియోగించాలని చెప్పారు. ప్రసవ సమయాన్ని ఎప్పటికప్పుడు మహిళా పోలీసులు సేవలను నాడు నేడుకు రూ.3 కోట్ల నిధులు విడుదల అంగన్వాడీ కేంద్రాలలో నాడు నేడు పనులకు ప్రభుత్వం రూ.3 కోట్లు విడుదల చేసిందన్నారు. నిర్మాణ సామగ్రి కొనుగోలు చేస్తున్నారు, తగిన లేబర్ను పెట్టి పనులు పూర్తి చేయాలన్నారు. సూపర్ వైజర్లు, సిడిపిఓలు, అంగన్వాడీ భవన నిర్మాణాలను పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం గర్భవతులకు బాలింతలకు వై ఎస్ ఆర్ సూంపూర్ణ పోషణ ప్లస్ ను పంపిణీ చేసారు.

ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి సూర్యలక్ష్మి, 11 మండలాల సిడిపి ఓలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ కవిత సస్పెన్షన్‌పై జీవీఎల్ అభ్యంతరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) కౌన్సిల్ సమావేశంలో బీజేపీ కార్పొరేటర్ మరియు జీవీఎంసీ కౌన్సిల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత యాదవ్ అప్రజాస్వామికంగా సస్పెన్షన్ చేసిన అధికార వైసీపీ వికృత ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నానని రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు ప్రకటించారు. తన వార్డు ప్రజల అభివృద్ధిని కోరుతూ కౌన్సిల్‌లో వైసీపీ కార్పొరేటర్ల మధ్య కవిత యాదవ్ 'చిరుత'లా పోరాడుతూ కౌన్సిల్‌లో ప్రజావాణిని వినిపించడంలో సమర్థులు.

ఒక ఎన్నికైన మహిళా నాయకురాలి పట్ల, అలాగే వెనుకబడిన యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళ పట్ల వైసీపీ నేతలు, మరియు వారి పార్టీ ఇలాగే వ్యవహరిస్తారా అని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను.

విశాఖపట్నం అభివృద్ధి కోసం పాటుపడుతున్న వ్యక్తిగా, కవిత యాదవ్ పట్ల దురుసుగా, అప్రజాస్వామికంగా ప్రవర్తించిన వైసీపీ నేతలు క్షమాపణ చెప్పాలని, మరియు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా కవిత వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాను. తన వార్డు ప్రజల కోసం పోరాడాలనే దృఢ సంకల్పానికి కట్టుబడియున్న కవితకి నా అభినందనలు. మరియు ఆమె పోరాడ పటిమ మరియు ప్రజల పట్ల కర్తవ్య భావం అందరికీ గర్వకారణం.

అన్యాయానికి వ్యతిరేకంగా ఆమె చేస్తున్న పోరాటానికి పూర్తి మద్దతునిచ్చి బలపరిచిన మాజీ శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజుకి, కవిత భర్త అప్పారావుకి, జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్రకి, ఎమ్మెల్సీ మాధవ్‌కి కూడా నా ప్రత్యేక అభినందనలు.

అభివృద్ధి వ్యతిరేక వైసీపీకి ఈ తరహా ఆందోళనలతో త్వరలో విశాఖ ప్రజల తరపున మొదటి ప్రత్యామ్నాయంగా బీజేపీ మారనుంది.

వైసీపీ, టీడీపీ రాజకీయ నేతలు భూములు ఆక్రమించడం, అవినీతి అక్రమాలతో ఒకరినొకరు కాపాడుకోవడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించనుండటంతో నిమగ్నమై ఉన్నందున బీజేపీ విశాఖపట్నంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసి వైసీపీ స్థానిక, రాష్ట్ర ప్రభుత్వాలకి వ్యతిరేకంగా ఉద్యమించనుంది.

## ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులకు మంత్రి అభినందన

**విజయనగరం:** జాతీయ స్థాయిలో 2021-22 సంవత్సరంలో స్వచ్ఛ విద్యా పురస్కారానికి జమ్ము మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ఎంపిక కావడం పట్ల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ హర్షం వ్యక్తంచేశారు. జమ్ము పాఠశాల ప్రదానోపాధ్యాయుడు ఎం.రామ్మోహన్‌తో కలసి, సమగ్రశిక్ష పి.ఓ. వి.స్వామినాయుడు, ఏ.ఎం.సి. చైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, ఎం.ఇ.ఓ. రాజు తదితరులు జిల్లాకు వచ్చిన విద్యాశాఖ మంత్రి బొత్స సత్యానారాయణను శనివారం ఆయన నివాసంలో కలిశారు.

ఈ సందర్భంగా జమ్ము పాఠశాలకు అవార్డు వచ్చిన విషయాన్ని తెలుపగా వారిని మంత్రి అభినందించారు. ఈ అవార్డు స్ఫూర్తితో జిల్లాలో మరిన్ని పాఠశాలలు స్వచ్ఛ పాఠశాలలుగా రూపొందించాలని ఆదేశించారు.

## నెలలో 40 వేల మందికి గృహాల రిజిస్ట్రేషన్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** నెల రోజుల్లో 40 వేల మందికి గృహాలను రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ తెలిపారు. పార్వతీపురం మండలం అడ్డాపుశీల వద్ద నిర్మిస్తున్న టిడ్కో గృహాలను పర్యవేక్షక ఇంజనీర్ డి. నరసింహమూర్తి, కార్యనిర్వాహక ఇంజనీర్ ఎస్. జ్యోతి తో కలిసి శనివారం చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 21 నాటికి 1.50 లక్షల గృహాలను రాష్ట్రంలో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఇందులో ఉమ్మడి విజయనగరం జిల్లా కు సంబంధించి 8,400 గృహాలను లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో టిడ్కో గృహాల నిర్మాణాన్ని ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నట్లు అయన పేర్కొన్నారు. పార్వతీపురంలో 768 టిడ్కో గృహాలను నిర్మిస్తున్నామని చెప్పారు. ఆగస్టు 20వ తేదీన పనులను ప్రారంభించామని ఇప్పటికీ 324 గృహాల నిర్మాణం పూర్తి చేశామని ఆయన అన్నారు. రివర్స్ టెండరింగ్ విధానంలో ప్రాజెక్టు గృహాలను 65 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నట్లు అయన తెలిపారు. 1992 నుండి 2020 సంవత్సరం వరకు చేపట్టిన ప్రాజెక్టులలో టిడ్కో గృహాల ప్రాజెక్టు అతి పెద్ద ప్రాజెక్టు అని ప్రసన్నకుమార్ చెప్పారు. పేద ప్రజలకు జగన్మోహన్ రెడ్డి ఈ గృహాలను బహుమతిగా అందించారని పేర్కొన్నారు. 24 గంటలు నీటి సరఫరా ఉండే విధంగా రాష్ట్రంలో అన్ని టిడ్కో కాలనీలను తయారు చేస్తున్నామని చెప్పారు. మురుగు నీటిపారుదలకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో 3 వందల చదరపు అడుగుల ఇళ్లను ఒక రూపాయికే లబ్ధిదారులకు అందిస్తామని తెలియజేశారని ఆ మేరకు పార్వతీపురంలో 768 గృహాలను ఒక రూపాయికే లబ్ధిదారులకు అందిస్తున్నట్లు చెప్పారు. గృహాల రిజిస్ట్రేషన్ విలువ 50 వేల రూపాయలు ఉందని దాన్ని కూడా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఒక యూనిట్ ఖరీదు 6.50 లక్షలుగా ఉందని దానికితోపాటు 20 గజాల అవిభాజ్య స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేస్తున్నామని వీటి మొత్తం వెరసి 10 లక్షల రూపాయలు ఖరీదు చేస్తుందని వీటిని లబ్ధిదారులకు ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గృహాలకు పుట్టి, వెట్రిఫైడ్ ఫ్లోరింగ్, వంటగదిలో గ్రానైట్ స్లాబు వేస్తున్నామని ఆయన చెప్పారు. ఇంత గొప్పటి సంక్షేమ ప్రభుత్వం చూడలేదని ప్రసన్నకుమార్ చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద దేశంలో కోటి 20 లక్షల యూనిట్ల ఇల్లు మంజూరు చేస్తే 32.60 లక్షల ఇళ్ళు ఆంధ్రప్రదేశ్ కు మంజూరై దేశంలోనే మొదటి స్థానంలో రాష్ట్రం ఉందని చెప్పారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర రెండు, మూడవ స్థానాల్లో నిలిచాయని ఆయన అన్నారు. 17 మునిసిపాలిటీ లలో 50 వేలు గృహాలను ఇప్పటికే లబ్ధిదారులకు అందించామని అందులో 25 వేలు గృహాలను రూపాయి విలువకే అందించామని చెప్పారు.

తోటపల్లి నుండి నీటి సరఫరా :

తోటపల్లి ప్రాజెక్టు నుండి టిడ్కో గృహాలకు నీటిని సరఫరా చేయుటకు చర్యలు చేపట్టామని ప్రసన్న కుమార్ తెలిపారు. ఉల్లి భద్ర వద్ద ఇంటెక్ వెల్ ను నిర్మించి అచ్చట నుండి టిడ్కో గృహాలకు నీటిని సరఫరా చేయుటకు చర్యలు చేపడుతున్నట్లు అయన చెప్పారు. నీటి వసతులు కల్పించుటకు తోటపల్లి వద్ద ప్రసన్నకుమార్ శనివారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఉప కార్యనిర్వక ఇంజనీర్ బాలకృష్ణమూర్తి, సహాయ ఇంజనీర్ ప్రవీణ్, కన్సల్టెంట్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జనహిత మ్యాట్రిమోనీ
తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, (మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003
వేదిక : ప్రహ్లాదపురం, ఆర్టీసీ డిపో ఎదురుగా
సింహాచలం రోడ్డు, విశాఖపట్నం



తేది: 6-11-2022 (ఆదివారం)
సమయం: ఉదయం 11.00 గం.ల నుండి
మధ్యాహ్నం గం. 3.00 వరకు
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై
బెంగుళూరు, పూణె వంటి ప్రముఖ
నగరాలలో పని చేస్తున్నసుమారు
400 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు
9393949345, 8074541283
98492 76884 (వంగూరి గణేష్: విశాఖపట్నం)

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.